بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **9**
సంచిక : **23**
వార్షిక చందా 600/-రూ॥

**06 జూన్ 2024 క్రీ, శ. 06 ఎహసాన్ 1403 హి, శ.**
**28 జుల్ ఖాయిద 1445 హి,ఖ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ اللّٰہَ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ
وَالۡاَرۡضِ ؕ یُحۡیٖ وَیُمِیۡتُ ؕ
وَمَا لَکُمۡ مِّنۡ دُوۡنِ اللّٰہِ
مِنۡ وَّلِیٍّ وَّلَا نَصِیۡرٍ ﴿۱۱۶﴾

**అనువాదం:** నిశ్చయముగా భూమ్యాకాశముల ప్రభుత్వం అల్లాహ్‌దే. అతడు బ్రతికించును, చంపును కూడ. మీ కొరకు అల్లాహ్ తప్ప మరెవడు మిత్రుడు గాని, సహాయకుడు గాని లేడు.

**( తౌబహ్: 116)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

" ఒకవేళ యాచకుడు గుర్రంపైన స్వారి చేస్తూ వచ్చినప్పటికి మీరు అతనికి దానం చేయకుండా ఉండకూడదు, నీవు అతనిని విసిగించుకో కూడదు" అని నిన్ను ఆదేశించడం జరిగింది.

ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.

ఆరోగ్యము కొరకు ఏ విధముగానైతే రోగనిర్ధారణపు అవసరముంటుందో అదే విధముగా ఉపన్యాసకులు కూడ తాము ఉపన్యసించుటకు ముందే ఆయా ప్రజలు ఏయే జబ్బులకు (బలహీనతలకు) గురైనారో నిర్ధారించుకొని వాటిని దృష్టి యందుంచుకోవడం వారి బాధ్యత. కాని కష్టతరమైన విషయమేమనగా, ఇలాంటి దూరదృష్టి, అవగాహణ సామార్థ్యం నిజమైన ప్రబోధకులకు తప్ప ఇతరులెవరికి లభించదు. ఈ కారణం చేతనే దేశంలో విజ్ఞావంతులైన వందలాది, వేలాది మంది ప్రబోధకులు తిరుగుచున్నప్పటికి, ఆచరణ్మాతకమైన స్థితి రోజు రోజుకు క్షీణిస్తున్నది. అన్ని రకాల సైద్ధాంతిక, విశ్వాస, గుణగణాల తప్పిదాలు మరియు బలహీనతలు తమ ప్రభావాన్ని (ప్రజలపై) చూపిస్తూనే ఉన్నాయి. ఇందుకు గల కారణం ఉపన్యాసములలో వాస్తవికత మరియు సత్యస్ఫూర్తి లేకపోవడం. ఇవన్నియు కారణాలే. కాని నేను ఇప్పుడు నా మిత్రులకు తెలియ జేయునదేమనగా, వాస్తవానికి వారు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తమ హృదయాలలో సత్యాన్ని పొందాలనే ఆకాంక్షను గుర్తించుకున్నారు కావున, వారు సన్మార్గమును మరియు సత్యనిదర్శనములను స్వీకరించు విషయంలో ఎగతాళి విధానమును అనుసరించవద్దు. నిజానికి ప్రబోధకుడు వివిధ రూపాలలో, వివిధ విధానాలలో తన అవసరాన్ని వ్యక్త పర్చ వచ్చును. అంత మాత్రమున మీరు అసలు వాస్తవాన్ని గ్రహించకుండా (ఆ ఉపన్యాసమును) వదిలి వేయడం వంటివి చేయకూడదు. ఎందుకనగా ఎవరైతే వారి అవసరాలను విని వారిని చులకనగా చూస్తారో వారు కూడ తప్పు చేసినవారు అవుతారు. ఎందుకనగా, ఏదేని ముత్యాన్ని గాన్ని, పగడాన్ని గాన్ని దుర్వాసన వచ్చే, మట్టి దుమ్ము పట్టిన (మురికి) గుడ్డలో దాచిపెట్టినచో, ఈ ఒక్క కారణంతో మీరు వాటిని విసిరి వేయుదురా?. అలా ఎన్నడు చేయరు. ఇంతకు మించి మరొక విషయమేమనగా, ఒకవేళ ప్రబోధకుడు తన అవసరాన్ని ప్రస్తావించినచో " **వ అమ్మా స్సాయిల ఫలా తన్‌హర్** (అజ్జుహా:4) అని మీరు ఆదేశించబడ్డారనే విషయాన్ని మర్చిపోయారా?. ఒకవేళ యాచకుడు గుర్రంపై స్వారి చేస్తూ వచ్చినప్పటికి మీరు అతనికి దానం చేయకుండా ఉండకూడదని, మీరు అతనిని విసిగించుకోకూడదని మిమ్ములను ఆదేశించడం జరిగింది. ఆఁ యాచించకూడదని అల్లాహ్ తాలా అతన్ని కూడ ఆదేశించాడు. అయినా కూడ అందుకు భిన్నముగా ఒకవేళ అతడు యాచించినచో అతడే శిక్షకు గురి అవుతాడు. కాని మీరు మాత్రం దేవుని ఒక గౌరవప్రదమైన ఆజ్ఞను ఆచరించక పోవడమనేది మీకు సమంజసం కాదు. మొత్తానికి ఒకవేళ మీవద్ద ఉన్నచో ఆ యాచకుడికి ఎంతో కొంత ఇచ్చి పంపించవలెను. ఒకవేళ లేనిచో సున్నితముగా అతనికి నచ్చజెప్పవలెను. **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 507)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూహురైరహ్ రజి యల్లాహ్ అన్‌హు ఈ విధముగా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవేళ ఎవరైన నన్ను మేక యొక్క వెనుక కాలు భాగపు లేదా ముందు కాలి భాగపు మాంసపు విందుకు ఆహ్వానించినచో ( అట్టి విందుకు) నేను తప్పకుండా చేరుకుంటాను. ఒకవేళ ఎవరైన నాకు మేక వెనుక కాలి బాగపు లేదా ముందు కాలి బాగపు మాంసంను బహుమానంగా పంపించినచో దానిని నేను తప్పకుండా స్వీకరిస్తాను.

(వివరణ) హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలిఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఈ హదీస్‌ను ఈ విధముగా విశ్లేషించారు. ఇక్కడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశమేమనగా, సాధారణ విందును గాని లేదా చిన్నపాటి బహుమానమును గాని రద్దుచేయను. తిబ్రాని ఒక కథనాన్ని ఇలా పేర్కొన్నాడు. హజ్రత్ ఉమ్ముల్ హకీముల్ ఖజయిఅ రజి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను " హుజూర్ (స)ఏ బహుమానంనైన తిరస్కరించు తారా ?" అని అడిగింది. అందుకు హుజూర్ (స) **మా అఖ్‌బహహు లౌ ఊహ్‌దియ ఇలయ్య కురాఉన్ లఖబిల్‌తు** అనగా బహుమానం ను తిరస్కరించడం చాలా చెడు విషయం. ఒకవేళ నన్ను ఎవరైన పాయా గాని లేదా డెక్క మాంసపు విందుకు ఆహ్వానించిన కూడ నేను తప్పకుండా చేరుకుంటాను. ఖుర్ఆన్ కరీం కూడ ఏదేని పాడుపడిన వస్తువులను బహుమానంగా స్వీకరించడంను చాలా గొప్ప ఉన్నత గుణంగా పేర్కొన్నది. ఇక్కడ తెలియునదేమనగా, హజ్రత్ ఉమ్మే హకీం ఖజాఅయా రజి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదో బహుకరించాలని భావించింది. కాని ఆ బహుమానం హుజూర్ (స) స్థాయికి తగినట్లుగా ఉంటుందో? లేదో? అని తరువాత బహుశా భయపడినట్లుంది. కాని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సమాధానంతో బహుమానంను ఇచ్చువారు, తీసుకునేవారు ఇచ్చే బహుమానం స్థాయికి తగినట్లుగా లేదు అని ఆలోచించకూడదనే విషయం తెటతెల్లమవుతుంది. ....

**(బుఖారి కితాబుల్ హిబ, సంపుటి 4, ప్రచురణ ఖాదియాన్ 2008)**

**ఇస్లాం మస్జిద్‌లో ఎక్కువ, తక్కువ జాతి వారు అనే వ్యత్యాసాన్ని ఎప్పుడు చూపించదు. ఈ విధముగా ఇస్లాం మానవ సమాజనంలో ఒక అసాధారణమైన సమానత్వమును స్థిరపర్చింది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అల్ హజ్ అధ్యాయపు 26వ సూక్తి **(ఇన్నల్లజీన కఫరూ వయ సుద్దూన అని స్సబీలిల్లాహి వల్ మస్‌జిదిల్ హరామిల్లజి జఅల్‌నాహు లిన్నాసి సవాఅల్ ఆకిఫు ఫీహి వల్ బాది వమన్ యురిద్ ఫీహిబిల్ హాదిన్ బి జుల్మిన్ నుజిఖ్‌హు మిన్ అజాబిన్ అలీమ్)** ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

**( గత సంచిక తరువాత )** మరల ప్రార్థనలలో సమన్యాయమును పాటింపజేయడం కోసమే ఇస్లాం ఇమామత్ కొరకు ఒక ప్రత్యేకమైన వంశాన్ని గాని లేదా ఒక ప్రత్యేకమైన జాతిని ఎంచుకో లేదు. క్రైస్తవులలో ఎన్నుకోబడిన ఫాద్రీలు తప్ప మరొక వ్యక్తి ప్రార్థనలు చేయించ కూడదు. సిక్కులలో కూడ గ్రంథీలు తప్ప మరో వ్యక్తి గ్రంథ్ సాహెబ్ (గ్రంథము పేరు) ను చదివి వినిపించకూడదు. కాని ఇస్లాం ఫాద్రీ మరియు పండితుల సాంప్రధాయమును అనుసరించదు. ఇస్లాం ప్రతి మానవున్ని దేవుని భక్తుడిగానే భావిస్తుంది. అందుకే ప్రతి ఒక్కముసల్మానుడికి నమాజ్ చేయించే అధికారాన్ని కల్పిస్తుంది. అన్నింటిని మించి మస్జిద్‌లో పేదవారు, ధనవంతులు అందరు కలిసి ఒకే వరుసలో నిలబడు తారు. ఒక న్యాయాధిపతి, ఒక నేరం మోప బడిన వ్యక్తి, ఒక జనరల్, ఒక సైనికుడు ప్రక్క ప్రక్కన నిలబడుతారు. ఏ వ్యక్తికి కూడ మరొకరిని వెనుకకు వెళ్ళమని చెప్పే అధికారము లేదు. ఆంగ్లేయుల చర్చిలలో చూసినట్లయితే ఈ సీటు ఫలాన లాట్ సాహెబ్ కోసం, ఈ సీటు ఫలాన వంశీయు ల కోసం అని ప్రత్యేకముగా లిఖించబడి ఉంటుంది. కాని ముస్లిం సమాజంలో ఇలాంటి ప్రత్యేకత అంటూ ఏమి ఉండదు. ఎందుకనగా ఇస్లాం మస్జిద్‌లో అందరికి సమానమైన హక్కును కల్పించింది. **(12వ పేజిలో)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఉహద్ యుద్ధ సంఘటనలో అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింల త్యాగాలు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపట్ల వారికి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలకు చెందిన ఉదాహరణలను నేను ప్రస్తావించాను. ఈ క్రమంలోనే హజ్రత్ అలీ రజి గారి వీరత్వంను గూర్చిన ఒక ఘటన మనకు లభిస్తుంది.

ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్క నుండి ప్రజలు దూరమైనప్పుడు నేను అమరుల మృతదేహాలను జరిపి చూడడం ప్రారంభించాను. కాని అక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించలేదు. అప్పుడు నేను ఇలా అన్నాను. అల్లాహ్ ప్రమాణం!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పారిపోయేవారు కాదు, మరియు నాకు అమరుల మృతదేహాలలో కూడ కనిపించలేదు. కాని అల్లాహ్ మన పట్ల కోపగ్రస్తుడైనాడు. అందుకే అతడు తన ప్రవక్తను తన వద్దకు తీసుకవెళ్ళాడు.

ఉహద్ యుద్ధం జరిగిన సందర్భములో ముసల్మానులు ఓటమి పరిస్థితితో ( శత్రువుల దాడిని తట్టుకోలేక ) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరముగా వెళ్ళిపోయారు. కాని హజ్రత్ అబూ తల్హా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి తమ ఢాలు ద్వారా హుజూర్ (స)కు రక్షణ కవచముగా ఉన్నారు.

నేను ఉహద్ రోజున హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాణాలు తగలకుండా తమ చేతుల ద్వారా కాపాడుతూ తమ చేతిని పని చేయకుండా చేసుకున్న స్థితిలో చూశాను. మరొక కథనములో ఇలా గలదు. వారి చేతికి భర్చి తగిలిందని , ఫలితముగా విపరీతవమైన రక్తస్రావం జరిగినట్లుగా, అందువలన వారు రజి సృహ కోల్పోయి క్రిందపడినట్లుగా ఉన్నది.

“ ఒక ముస్లిం మహిళ, ఆమే పేరు ఉమ్మేఉమ్మార. ఖడ్గమును చేతపట్టుకొని శత్రువులతో పోరాడుతూ, వారిని హతమార్చుతూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నారు. ఆ సమయంలో అబ్దుల్లాహ్ బిన్ ఖుమిఅ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయుటకు ముందుకు వస్తున్నాడు. ఈ ముస్లిం మహిళ వెంటనే ముందుకు వచ్చి ఆ దాడిని తాను అడ్డుకున్నది.

ఇప్పుడు నేను ఏ విధముగానైతే సాధారణముగా దుఆల కోసం సూచించినట్లుగా ఫలస్తీనీయుల కోసం , పరిస్థితులు చక్కబడడం కోసం దుఆలు చేస్తూనే ఉండండి. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ ముస్లిం దేశాలకు తమ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును కల్గించుగాకా!. ప్రపంచంలో నెలకొన్ని ఈ అల్లరులు అలజడులు అంతమొందుగాకా!.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. తమ స్వప్రయోజనాల కోసం వారు ఎల్లప్పుడు అహ్మదీయులను టార్గెట్ చేస్తుంటారు. అదే విధముగా కొన్ని తీవ్రవాద సంస్థల నుండి కూడ జమాఅత్ ఆపద ఉన్నది. జమాఅత్‌కు , జమాఅత్ సభ్యులకు అన్ని చోట్ల రెట్టింపు ఆపదలున్నాయి. ఒకటి నగరవాసులుగా, రెండవది అహ్మదీయులైనందున. రబ్వా మరియు ఇతర ప్రాంతాల అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారందరిని తమ రక్షణలో కాపాడుగాకా!. దుష్టుల దుష్టత్వంలను వారిపైనే పడునట్లు చేయుగాకా!. అల్లాహ్ తాలా అన్ని దేశాలలో ఉన్నటు వంటి అహ్మదీయులను కాపాడుగాకా!.

**“సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 ఫిబ్రవరి 2024 ( 02 తబ్లీఘ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం” ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఉహద్ యుద్ధ సంఘటనలో అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింల త్యాగాలు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపట్ల వారికి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలకు చెందిన ఉదాహరణలను నేను ప్రస్తావించాను. ఈ క్రమంలోనే హజ్రత్ అలీ రజి గారి వీరత్వంను గూర్చిన ఒక ఘటన మనకు లభిస్తుంది. కావున హజ్రత్ అలీ రజి గూర్చిన ఒక కథనము ఈ విధముగా గలదు. ఉహద్ యుద్ధ సందర్భములో ఇబ్నే ఖమియ్యా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను హతమార్చినప్పుడు అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినట్లుగా భావించి, అతడు ఖురైష్‌ల (నాయకుల) వద్దకు చేరుకొని నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినాను అని చెప్పుకున్నాడు. అయితే హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి అమరుడు కాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును హజ్రత్ అలీ రజికు అప్పగించారు. ఈ విధముగా హజ్రత్ అలీ రజి మరియు ఇతర ముసల్మానులు కలిసికట్టుగా యుద్ధం చేశారు. **(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 529, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2001)**

హజ్రత్ అలీ రజి అవిశ్వాసుల పతాకనాయకులను ఒకరి తరువాత మరొకరిగా హతమార్చుతూ వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసుల మరొక బృంధాన్ని చూసి, వారిపై దాడి చేయమని హజ్రత్ అలీ రజికు సూచించారు. ఈ క్రమంలో హజ్రత్ అలీ రజి అమర్ బిన్ అబ్దుల్లాహ్ జమీఇని హతమార్చినారు. ఫలితముగా వారి బృంధం చెల్లా చెదురైనది. ఆ తరువాత హుజూర్ (స) అవిశ్వాసుల మరొక బృంధంపై దాడి చేయమని సూచించారు. ఈ సారి హజ్రత్ అలీ రజి షైయిబా బిన్ మాలిక్‌ను హతమార్చినారు. అప్పుడు హజ్రత్ జిబ్రాయిల్ అలైహిస్సలాం ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! నిశ్చయముగా వారు సానుభూతికి అర్హులు. అనగా హజ్రత్ అలీ రజిను గూర్చి చెప్పడం జరుగుతుంది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఆం అలీ నాకు చెందినవాడు, నేను అలీకి చెందినవాడిని. అందుకు హజ్రత్ జిబ్రాయిల్ (అ) ఇలా అన్నాడు. నేను మీ ఇరువురికి చెందినవాడిని.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పేజి 65, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్)

ఈ విషయాన్ని షియ్యా వర్గీయులు హెచించుతూ చాలా ఎక్కువగా పొగడ్తు ఉంటారు.

హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు. ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్క నుండి ప్రజలు దూరమైనప్పుడు నేను అమరుల మృతదేహాలను జరిపి చూడడం ప్రారంభించాను. కాని అక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించలేదు. అప్పుడు నేను ఇలా అన్నాను. అల్లాహ్ ప్రమాణం!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పారిపోయేవారు కాదు, మరియు నాకు అమరుల మృతదేహాలలో కూడ కనిపించలేదు. కాని అల్లాహ్ మన పట్ల కోపగ్రస్తుడైనాడు. అందుకే అతడు తన ప్రవక్తను తన వద్దకు తీసుకవెళ్ళాడు.

కావున నేను చివరికి హతమార్చబడునంత వరకు యుద్ధం చేస్తూనే ఉండడంలోనే నా శ్రేయస్సు గలదు. హజ్రత్ అలీ రజి మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నేను నా ఖడ్గపు ఒరను చీల్చినాను. ఆపై ఖడ్గముతో శత్రువులపై దాడి చేశాను. వారందరు చెల్లాచెదురైనారు. అంతలోనే నేను చూసిన దృశ్యమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలోనే ఉన్నారు. **(ఉసదుల్ ఘాబా, సంపుటి 4, పేజి 94, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

సయీద్ బిన్ ముసయ్యిద్ రజి ఇలా ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధంలో హజ్రత్ అలీ రజికు 16 గాయాలైనాయి. **(ఉసదుల్ ఘాబా, సంపుటి 4, పేజి 93, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు కష్టాల కడలి తరువాత శుభముల ఖజానాలు ఉంటాయి అనే ఆంశాన్ని వివరిస్తూ ఇలా తెలిపారు. " హజ్రత్ అలీ రజి ఉహద్ నుండి తిరిగి వచ్చిన తరువాత హజ్రత్ ఫాతిమా రజికు తమ ఖడ్గాన్ని అప్పగిస్తూ ఇలా అన్నారు. దీనిని కుడుగుము. ఈ రోజు ఈ ఖడ్గము చాలా గొప్ప పని చేసింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి మాటలను విన్నారు. కావున హుజూర్ (స) ఇలా అన్నారు. అలీ రజి! నీ ఒక్క ఖడ్గమే ఇంత గొప్ప పని చేయలేదు. నీకు చెందిన మరికొంత మంది సోదరులు కూడ ఉన్నారు. వారి ఖడ్గాలు కూడ తమ ప్రావీణ్యంను చూపించాయి. ఈ క్రమంలో హుజూర్ (స) 6గురు, 7 గురు అనుచరుల పేర్లను ప్రస్తావించారు. వారి ఖడ్గాలు కూడ నీ ఖడ్గము కంటే తక్కువగా పని ఏమి చేయలేదు. " **(మసాయబ్‌కే నీచే బర్కతోఁ కే ఖజానే మఖ్ఫీ హెూతే హైఁ, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పేజి 59)**

హజ్రత్ అబూ తల్హా అన్సారి రజి ను గూర్చి కూడ ఈ యుద్ధ ఆధారముగా ఒక ప్రస్తావన లభిస్తుంది. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. ఉహద్ యుద్ధం జరిగిన సందర్భములో ముసల్మానులు ఓటమి పరిస్థితితో ( శత్రువుల దాడిని తట్టుకోలేక ) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరముగా వెళ్ళిపోయారు. కాని హజ్రత్ అబూ తల్హా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి తమ ఢాలు ద్వారా హుజూర్ (స)కు రక్షణ కవచముగా ఉన్నారు. హజ్రత్ అబూ తల్హా రజి ఎంత గొప్ప విల్లు కారుడు అనగా, చాలా వేగంగా బాణాలను సందించేవారు. ఆ రోజు వారి రజి గారి రెండు లేదా మూడు విల్లులు విరిగిపోయాయి. అనగా బాణాలు దూరం వరకు వెళ్ళడం కోసం వారు విల్లును చాలా బాగా లాగేవారు. అలా వారు రజి లాగడం వలన అవి విరిగిపోయాయి. ఆ సమయంలో ఏ అనుచరుడైన తమ బుట్టలో బాణాలను తీసుకొని వారి ముందు నుండి వెళ్ళినచో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఆ బాణాలను అబూ తల్హా కొరకు ఇచ్చిపోండి అని అనేవారు. అనగా వారు చాలా మంచి విల్లుకారుడు, కావున మీరు మీ బాఁణాలను కూడ వారికి ఇవ్వండి అని అర్థం. వీరు రజి ఆ సమయంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి ఉన్నారు. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ తలను పైకి ఎత్తి ప్రజలను చూస్తుండేవారు. అప్పుడు హజ్రత్ అబూ తల్హా రజి ఇలా అనేవారు. **బి అబి అన్‌త వ ఉమ్మి యా రసూలల్లాహి లా యుసీబుక సహ్మున్ నహ్రీ దూన నహ్రిక** అనగా నా తల్లిదండ్రులు మీ (స) కొరకు అంకితం అవుదురు గాకా!. మీరు తల ఎత్తి చూడకండి!. అలా చూసినచో వారి బాణాలలో ఏదేని బాణం మీకు తగలవచ్చును. నా యద హుజూర్ (స) యదకు అడ్డుగా ఉన్నది.

బుఖారి నుండి ఈ కథనాన్ని సేకరించడం జరిగింది. **(బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఇజ్ హమ్మత్ తాయిఫతాని మిన్‌కుం ... హదీస్ 4064) (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 384-385, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ అబూ తల్హా రజి ఒకే ఢాలు ద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడేవారు. హజ్రత్ అబూ తల్హా రజి చాలా మంచి విల్లు కారుడు. వారు రజి బాణాలు వేస్తున్నప్పుడు ఆ బాణాలు ఎక్కడి పడుతున్నాయి అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం త్రొంగి చూసేవారు. **(సహి బుఖారి కితాబుల్ జిహాద్, బాబ్ అల్ ముజన్ వ మిన్ యత్రస్ బత్రస్ సాహిబా, హదీస్ 2902)**

వజీహి లి వజ్‌హికల్ విఖాఉ

వ నఫ్‌సి లి నఫ్‌సికల్ ఫిదాఉ

అనగా నా ముఖము మీ ముఖమును కాపాడుటకు ఉన్నది. నా ప్రాణము మీ ప్రాణమును కాపాడుటకు అర్పించబడుటకు సిద్ధముగా ఉన్నది. **(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పేజి 665, ముసన్నిద్ హదీస్ 13781, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్1998)**

హజ్రత్ అబూ తల్హా అన్సారి రజిను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు. " అబూ తల్హా అన్సారి రజి బాణాలను వేస్తూ వేస్తూ మూడు విల్లులను విరగగొట్టారు. శత్రువుల బాణాలకు వ్యతిరేకముగా తమ చాతిని చాపి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శరీరంను తమ ఢాలు ద్వారా కప్పిపుచ్చారు. "**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 495)**

ఆ తరువాత హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి గారి ప్రస్తావన కూడ మనకు దొరకుతుంది. వారు (హజ్రత్ అబూ తల్హా రజి) అన్సారి గారు. వీరు ఖురైష్‌లకు చెందినవారు. ఉహద్ యుద్ధం రోజున ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుటకు హుజూర్ (స) పైకి వచ్చే బాణాలను వీరు తమ చేతిపైకి తీసుకునేవారు. హజ్రత్ తల్హా రజి ఉహద్ రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి యుద్ధంలో పాల్గొన్నారు. వారు ఆ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు కలిసి నిలకడగా ఉన్నవారిలో ఒకరు. వారు రజి మరణంపై బైఅత్ చేశారు. మాలిక్ బిన్ జుహైరహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణం వేయగా, హజ్రత్ తల్హా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును తమ చేతులు అడ్డుపెట్టి కాపాడినారు. ఆ సమయంలో బాణము వారి రజి చిటికన వ్రేలుకు తగిలింది. అందువలన ఆ వ్రేలు పని చేయకుండా పోయింది. ఎప్పుడైతే వారి వ్రేలుకు బాణము తగిలిందో అప్పుడే వారి నోటి నుండి సూస్ అనే శబ్ధం వచ్చింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఒకవేళ ఆ సమయంలో వారు రజి బిస్మిల్లాహ్ అని పలికినచో వారు రజి ప్రజలు ఈర్ష్యతో చూస్తుండగా స్వర్గంలోకి ప్రవేశించేవారు. **(అత్తాబ్ఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్, భాగం3, పేజి 162-163, తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఖురైష్ దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)**

ఈ ఘటనకు చెందిన వివరాలు సీరత్ హలబియాలో ఒక కథనములో ఈ విధముగా గలదు. ఖైస్ బిన్ అబూ హాజిమ్ ఇలా తెలిపారు. నేను ఉహద్ రోజున హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాణాలు తగలకుండా తమ చేతుల ద్వారా కాపాడుతూ తమ చేతిని పని చేయకుండా చేసుకున్న స్థితిలో చూశాను. మరొక కథనములో ఇలా గలదు. వారి చేతికి ఛర్చి తగిలిందని , ఫలితముగా విపరీతవమైన రక్తస్రావం జరిగినట్లుగా, అందువలన వారు రజి స్పృహ కోల్పోయి క్రిందపడినట్లుగా ఉన్నది. హజ్రత్ అబూబకర్ రజి వారి ముఖముపై నీటిని చల్లగా వారు స్పృహలోకి వచ్చారు. స్పృహలోకి రావడంతోనే వారు రజి వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారు? అని అడిగారు. హజ్రత్ అబూబకర్ రజి వారితో ఇలా అన్నారు. హుజూర్ (స) క్షేమముగానే ఉన్నారు. హుజూర్ (స) నన్ను నీ పరిస్థితిని చూసి రమ్మని పంపించారు.

అప్పుడు హజ్రత్ తల్హా రజి ఇలా అన్నారు. **అల్ హమ్‌దులిల్లాహి కుల్లు ముసీబతిన్ బఅదహూ జలలహు** అనగా సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగా ఉన్నచో ఏ కష్టమైన చిన్నదిగానే అనిపిస్తుంది. **(సీరత్ హలబియ, సంపుటి 2, పేజి324, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

హజ్రత్ తల్హా రజి కుమార్తేలు అయినా ఆయిషా మరియు ఉమ్మే ఇస్‌హాఖ్‌లు ఆ ఇరువురు ఈ విధముగా తెల్పినారు. ఉహద్ యుద్ధంలో మా తండ్రిగారికి 24 గాయాలైనాయి. వాటిలో ఒకటి తలపై అయ్యింది. కాలికి చెందిన ఒక నరం తెగిపోయింది. చేతి వ్రేలు ఒకటి పనికిరాకుండా పోయింది. మిగిలిన గాయాలన్ని శరీరానికి అయ్యాయి. వారు స్పృహ త్రప్పి పడిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముందు దంతాలలో రెండు విరిగిపోయాయి. హుజూర్ (స) ముఖము కూడ గాయమైంది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ స్పృహ త్రప్పి పడిపోయారు. హజ్రత్ తల్హా రజి హుజూర్ (స)ను భుజమున ఎత్తుకొని ముందు ఉన్నటు వంటి శత్రువులతో పోరాడుతూనే వెనుకకు వెనుకకు నడుస్తూ చివరికి వారు రజి ఒక కనుమ వరకు చేరుకొని హుజూర్ (స)కు తోడుగా నిలుస్తూ కూర్చోబెట్టినారు. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా భాగం 3, పేజి 163, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

ఉహద్ యుద్ధంలో ప్రాణత్యాగం చేయునట్టి మరియు విధేయతను ప్రదర్శించునట్టి అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిఈ విధముగా పేర్కొన్నారు. ఉహద్ యుద్ధం రోజున ఖాలిద్ బిన్ వలీద్ ముసల్మానులపై మేరుపుదాడి చేసినప్పుడు ముసల్మానులలో అలజడి నెలకొన్నది. కొంత మంది అనుచరులు పరుగెత్తుకుంటూ వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ చేరుకున్నారు. సంఖ్యా పరంగా చూసినచో వారు ఎక్కువలో ఎక్కువగా 30 మంది ఉండవచ్చును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి యుద్ధం చేస్తున్న చోట ఖురైష్‌లు చాలా విరోచితముగా దాడి చేశారు. ఈ క్రమంలో అనుచరులు ఒకరి తరువాత మరొకరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుతూ మృత్యుఒడిలోకి చేరుకున్నారు. ఖడ్గపు వీరులే కాకుండా వీల్లువీరులు ఎతైన ప్రాంతంలోనిలబడి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణాల వర్షంను కురిపించసాగారు. ఆ సమయంలో శత్రువులు విపరీతముగా బాణాల వర్షంను కురిపించడంను చూసిన తల్హా రజి నిజానికి వీరు కూడ ఖురైష్‌ల వంశానికి చెందినవారు మరియు మక్కా నుండి ప్రస్తానం చేసిన ముహాజిర్లలో ఒకరు శత్రువులందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపైనే బాణాలను వేస్తున్నారని గ్రహించి తమ చేతులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టి నిలబడ్డారు. గురిపెట్టి

వదిలిన బాణాలన్నియు వరుసగా వచ్చి తల్హా రజి చేతికి తగిలేవి. అయినా కూడ ప్రాణత్యాగం చేయుటకు, విధేయతను ప్రదర్శించుటకు వెనుకాడని ఆ అనుచరుడు తమ చేతులను ఏ మాత్రం కదిలించలేదు. అలా బాణాల వర్షం కురుస్తూనే ఉన్నది. ఇలా తల్హా రజి చేతులు తీవ్రమైన గాయాల వలన పూర్తిగా పనికి రాకుండా పోయింది. కేవలం ఒకే ఒక చేయి పనిచేస్తుండేది.

చాలా సంవత్సరాల తరువాత ఇస్లాం యొక్క నాలుగవ ఖలీఫా కాలంలో ముసల్మానులు పరస్పరం పోరాడుకునే సమయంలో శత్రువు ఒకరు వెటకారంగా తల్హా రజిను ఓ మొండిచేయివాడా! అని అన్నాడు. అనగా ఓ చేయి పని చేయని వాడా!. అందుకు వెంటనే మరొక అనుచరుడు ఇలా అన్నారు. అవును మొండి చేయి వాడే. కాని ఇది ఎంతటి శుభప్రదమైన మొండిచేయియో నీకు తెలుసా!. ఈ చేయి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును కాపాడుతూ పనికి రాకుండా మొండిచేయిగా మారిపోయింది. ఉహద్ యుద్ధం తరువాత ఎవరో ఒక వ్యక్తి తల్హా రజిను ఇలా అడిగాడు. బాణాలు మీ చేతిపై పడుతున్నప్పుడు నీకు ఎలాంటి బాధ కలుగలేదా?. నీ నోటి నుండి ఉఫ్ అనే పదం కూడ వెలువడలేదా?? తల్హా రజి ఇలా సమాధానం ఇచ్చారు. బాధ కూడ కల్గింది మరియు ఉఫ్ అనే పదం కూడ వెలువడుటకు సిద్ధముగా ఉన్నది. కాని నేను ఉఫ్ అనే పదాన్ని కూడ పలకలేదు. ఎందుకనగా ఒకవేళ నేను ఉఫ్ పలికినచో ఎక్కడ నాచేయి కదులుతుందో, ఎక్కడ బాణాలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు గ్రుచ్చు కుంటాయో అని భయపడ్డాను. **(దిబాచ తఫ్సీరుల్ కుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంబీపుటి 20, పేజి 250)**

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఆయా ప్రాణ త్యాగాలు చేయుటకు సిద్ధపడిన వారిలో ఒకరు. వారు ఎంతో వీరత్వంను ప్రదర్శిస్తూ తమ విధేయతను చాటిచెప్పారు. ఆయిషా బిన్త్ సఅద్ రజి తమ తండ్రిని ఆధారం చేసుకొని ఈ విధముగా తెలిపారు. ప్రజలు ఎప్పుడైతే అనగా శత్రువులు తిరిగి వచ్చి దాడి చేశారో అప్పుడు నేను ఒక ప్రక్కకు నెట్టివేయబడ్డాను. అప్పుడు నేను ఇలా ఆలోచించాను. నేను వారిని స్వయముగా ఎదుర్కొంటాను లేదా నా ప్రాణాలను అర్పించి మోక్షాన్ని పొందుతాను. నేను అమరుడనైపోతాను. ఈ క్రమంలోనే నేను ఒక్కసారిగా ఒక ఎరుపు రంగు ముఖము గల వ్యక్తిని చూశాను. అవిశ్వాసులు ఆ వ్యక్తిని హతమార్చేందుకు సిద్ధముగా ఉన్నారు. అంతలోనే వారు తమ చేతి నిండ రాళ్ళగుళికలను తీసుకొని శత్రువు ముఖముపై విసిరాడు. అంతలోనే ఆ వ్యక్తి మరియు నా మధ్యకు మిఖ్దాద్ వచ్చాడు. నేను వారిని ఆ వ్యక్తిని గూర్చి అడిగాను. అందుకు మిఖ్దాద్ నాతో ఇలా అన్నాడు. ఓ సఅద్! వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. మిమ్ములను పిలుస్తున్నారు. అప్పుడు నేను లేచి నిలబడ్డాను. ఆ సమయంలో నాకు ఎలాంటి బాధ లేనట్లుగా అనిపించింది. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. హుజూర్ (స) నన్ను తమ ముందు కూర్చోబెట్టుకున్నారు. నేను బాణాలు వేయసాగాను. బాణాలు వేస్తూ ఈ విధముగా దుఆ చేశాను. ఓ అల్లాహ్! ఇది నీ బాణము. నీవే ఈ బాణముతో నీ శత్రువును హతమార్చుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నీవు సఅద్ దుఆను స్వీకరించుము. ఓ అల్లాహ్! సఅద్ గురిని సరి చేయుము. ఓ సఅద్! నా తల్లిదండ్రులు నీకు అంకితమైపోవుదురుగాకా! సఅద్ ఇలా తెలిపారు. అనగా సఅద్ ఈ ఘటనను తెల్పుచున్నాడు. ఈ విధముగా నేను పని చేస్తున్నాను. కాని ఆ సమయంలో ఎవరో ఒక దేవదూత మా మధ్యకు వచ్చినట్లుగా నాకు అనిపించింది. అతడు కూడ మాతో కలిసి పోరాడుతున్నాడు. కాని ఆ సమయంలో ఎవరో నాతో వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని అన్నారు. కావున సఅద్ మరల ఇలా తెలిపారు. నేను ఏ బాణమును వేసిన ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే ఇలా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! ఇతని గురి తప్పకుండా చూడుము. మరియు ఇతని దుఆను స్వీకరించుము. చివరికి నేను నా సంచిలో ఉన్నటు వంటి బాణాలన్నింటిని వేసి ఖాళిగా కూర్చున్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ విల్లుల పొదలో ఉన్నటు వంటి బాణాలను తీసి నా ముందు పరిచారు. వాటిలో నుండి క్రింద పొద పైన రెక్కలు లేని ఒక బాణమును తీసి ఇచ్చారు. అది ఇతర బాణాల కంటే చాలా పదునుగా ఉన్నది.

అల్లామా జహరీ రహ ఇలా వ్రాసారు. ఆ రోజున సఅద్ రజి వెయ్యి బాణాలను వేశారు. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 200-201, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

ఉహద్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా నిలకడగా కొంత మంది అనుచరులే ఉన్నారు. ఆ సమయంలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు. సఅద్ బిన్ వఖాస్ రజికు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా బాణాలు అందించేవారు. హజ్రత్ సఅద్ రజి ఆ బాణాలను శత్రువులపై వేసేవారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజితో ఇలా అన్నారు. నీపై మా తల్లిదండ్రులు అంకితం అవుదురు గాకా!. నీవు నిరంతరం బాణాలను వేస్తు ఉండుము. సఅద్ రజి తమ జీవితపు చివరి కాలం వరకు ఈ పదాను చాలా గొప్పగా ప్రస్తావించుతూ ఉండేవారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జాబషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పేజి 495)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున తమ విల్లుల పొదలోంచి బాణాలను తీసి నాకు అందిస్తూ ఇలా అనేవారు. నా తల్లిదండ్రులు నీకు అంకితమైపోవుదురు గాకా! నీవు బాణాలను వేస్తూ ఉండుము. **(సహీ బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఇజ్ హమ్మత్ తాయిఫతాని మిన్కుం... హదీస్ 4055)**

హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి కొరకు కాకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొకరి కోసం తమ తల్లిదండ్రులు అంకితమైపోవుదురు గాకా! అని దీవిస్తున్నట్లుగా దుఆ చేయడంను నేను వినలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున హజ్రత్ సఅద్ రజితో ఇలా అన్నారు. నా తల్లిదండ్రులు నీపై అంకితమైపోవుదురు గాకా! నీవు బాణాలు వేస్తూ ఉండుము. ఓ శక్తివంతుడైన యువకుడా! నీవు బాణాలను వేస్తూనే ఉండుము. **(జామిఅ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ అర్కమ్ ఫిదాక్ అబీ వ ఉమ్మి, హదీస్ 3753)**

కాని బుఖారి లో మరొక కథనము ఇలా గలదు. హజ్రత్ సఅద్ రజి పేరుతో పాటు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి పేరు కూడ ప్రస్తావించబడింది. వారి కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఫిదాక అబీ వ ఉమ్మీ అనగా నీపై నా తల్లిదండ్రులు అంకితమైపోవుదురు గాకా!. **(సహీ బుఖారి, కితాబుల్ ఫజాయిలున్నబి (స), బాబ్ మనాకిబు జ్జుబైర్ బిన్ అవామ్ రజి , హదీస్ 3720)**

అదే విధముగా హజ్రత్ అబూ దుజాన రజిగారి త్యాగంను గూర్చిన ప్రస్తావన కూడ లభిస్తుంది. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఉహద్ యుద్ధంలో హజ్రత్ అబూ దజాన రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించు క్రమంలో ఢాలులాగా నిలబడి ఉన్నారు. ఈ క్రమంలోనే వారు రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు హుజూర్ (స) వైపు తమ ముఖమును త్రిప్పి నిలిచున్నారు. వచ్చే బాణాలన్ని హజ్రత్ అబూ దజానా రజి గారి నడుముకు తగిలేవి. వారు కొంచం వంగినట్లుగా నిలబడేవారు, వచ్చే బాణాలన్నింటికి తమ నడుమును అడ్డుగా పెట్టేవారు. అలా వారి నడుముకు చాలా బాణాలు గ్రుచ్చు కున్నాయి. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 314, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008)**

హజ్రత్ అబూదజానా రజి గారి నిలకడను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజిగారు ఇలా వ్రాసారు. “ అబూ దజానా రజి చాలా సమయం వరకు హుజూర్ (స) గారి శరీరంకు తమ శరీరమును అడ్డుగా వేసి కాపాడినారు. ఏ బాణము గాని రాయి గాని వచ్చినా కూడ వాటిని వారు రజి తమ శరీరంతో అడ్డుకునేవారు. అలా వారి శరీరం బాణాలు గ్రుచ్చుకోవడం వలన తూట్లు తూట్లుగా మారిపోయింది. అయినా కూడ వారు ఉఫ్ అని అనలేదు. ఒకవేళ తమ శరీరం ఏ మాత్రం కదిలినా కూడ దాని వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శరీరంపై బాణమో లేదా రాయి వచ్చి తగులుతుంది అని భయపడ్డారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 495)**

మరల హజ్రత్ సుహైల్ బిన్ హునైఫ్ రజి గూర్చిన ప్రస్తావన గలదు. వీరు కూడ చాలా ప్రాముఖ్యత కల్గిన అనుచరులు. వీరు కూడ ఉహద్ యుద్ధంలో నిలకడగా ఉండి పోరాడినారు. ఆ రోజు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మరణంపై బైఅత్ చేశారు. వారు రజి యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ఢాలు వలే దృఢముగా నిలబడి పోరాడినారు. శత్రువుల

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

భీకర దాఢి వలన ముసల్మానులు చెల్లాచెదురైనప్పటికి వీరు మాత్రం ఆ సమయంలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి బాణాలను వేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. సుహైల్‌కు బాణాలు అందించండి. ఎందుకనగా అతడు చాలా సులువుగా బాణాలు వేస్తుంటాడు.

**(అల్ ఇస్తియాబ్, సంపుటి 2, పేజి 662-663, దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992)**

మరల ఒక మహిళ అనుచరురాలు హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజిను గూర్చిన ప్రస్తావన గలదు. వీరు ఉహద్ యుద్ధంలో వీరవనితగా నిలిచారు. ఈ ధైర్య సహసాలను ప్రదర్శించు అనుచరురాలు ఎంతో విధేయత మరియు అంకిత భావంను కల్గినవారు. వీరి పూర్తి పేరు ఉమ్మే ఉమ్మార ఉమ్మార మాజినియా. హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజి పేరు నుసైబాగా ఉండెను. నుసైబ అసలు పేరు. వీరు హజ్రత్ జైద్ బిన్ ఆసిమ్ రజి గారి భార్య. హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజి స్వయముగా ఇలా తెలిపారు. ఉహద్ యుద్ధ సమయంలో ప్రజలు ఏమి చేస్తున్నారో చూడడానికి నేను యుద్ధ మైదానానికి వెళ్ళాను. నా వద్ద నీటితో నిండి ఒక తోలు సంచి కూడ ఉన్నది. ఆ సంచిని నేను గాయపడిన వారికి మంచినీటిని త్రాగించుటకు వెంట తీసుకవెళ్ళాను. ఈ క్రమంలోనే నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నాను. ఆ సమయంలో హుజూర్ (స) అనుచరుల మధ్యలో ఉన్నారు. ఆ సమయంలో ముసల్మానుల ఆధిపత్యం కొనసాగుచున్నది. అనగా యుద్ధం ప్రారంభమైన సమయం యొక్క ఘటన. ఆ తరువాత కొంత సమయానికి అనుచరులు చెల్లాచెదురైనారు. అనగా కనుమను వదిలివేసినందున అవిశ్వాసులు వెనుక నుండి దాడి చేశారు. మరల ఇలా తెలిపారు. ఒకవైపు అన్యారాధులందరు నలువైపుల నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయసాగారు. ఆ దృశ్యాన్ని చూసిన నేను వెంటనే నిలబడి నేను కూడ పోరాడడం ప్రారంభించాను. నేను ఖడ్గం ద్వారా శత్రువులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు రాకుండా అడ్డుకుంటున్నాను. దానితో తోడుగా నేను విల్లుతో బాణాలు కూడ వేయడం ప్రారంభించాను. ఈ క్రమంలో నేను కూడ గాయపడ్డాను. ఈ అనుచరురాలి భుజంకు కూడ చాలా లోతైన గాయమైనది. నిన్ను ఎవరు ఇంతగా గాయపర్చినారు? అని ఆ అనుచరురాలిని అడుగగా, ఇబ్నే ఖమీఅ అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమ్మే ఉమ్మార మరల ఇలా తెలిపారు. ఎప్పుడైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన ఉన్న ముసల్మానులు చెల్లాచెదురైనారో అప్పుడు ఇబ్నే ఖమిఅ ముహమ్మద్ (స) ఎక్కడ ఉన్నారో నాకు చూపించండి. ఒకవేళ వారు ఈ రోజు ప్రాణాలతో బయట పడినచో నేను ప్రాణాలతో ఉండను అంటూ అతడు ముందుకు వెళ్ళసాగాడు. అనగా ఈ రోజు వారైన ఉంటారు లేదా నేనైన ఉంటాను. అతడు సమీపంనకు రాగానే ఆ మహిళ అనుచరురాలు ఇలా తెలిపారు నేను మరియు ముస్ అబ్ బిన్ ఉమైర్ రజి ఇరువురం కలిసి అతనిని అడ్డుకున్నాము. ఆ క్రమంలోనే అతడు నాపై దాడి చేసి నన్ను ఈ విధముగా గాయపర్చినాడు. నా భుజంపై ఈ గాయం ఎందుకు ఏర్పడింది అని అడుగుచున్నారు కదా! ఈ గాయాన్ని అతడే ఇబ్నే ఖమిఅ చేశాడు. నేను అతనిపై చాలా సార్లు దాడి చేశాను. కాని ఆ దేవుని శత్రువు రెండు కవచాలను ధరించి ఉన్నాడు. కొందరు ఉలమాలు ఈ విధముగా వ్రాసారు. ఉహద్ యుద్ధ సమయంలో నుసైబ మరియు వారి భర్త హజ్రత్ జైద్ బిన్ ఆసిమ్ రజి మరియు వారి ఇద్దరు కుమారులు ఖుబైబ్ మరియు అబ్దుల్లాహ్ అందరికి అందరు యుద్ధంలో పాల్గొనడానికి వెళ్ళారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారందరితో ఇలా అన్నారు. అల్లాహ్ తాలా మీ కుటుంబ సభ్యులందరిని కరుణించుగాకా!. మరొక కథనములో ఈ విధముగా గలదు. అల్లాహ్ తాలా మీ కుటుంబానికి శుభములను అనుగ్రహించుగాకా!. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన దుఆను గూర్చి హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజి అనగా నుసైబా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నారు. మేము స్వర్గంలో కూడ మీతో పాటు ఉండునట్లు మీరు మా కోసం అల్లాహ్ తాలా దుఆ చేయండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేస్తూ ఇలా అన్నారు. ఓ అల్లాహ్! వీరిని స్వర్గంలో నాకు తోడుగా మరియు నా మిత్రులుగా చేయుము. అందుకు హజ్రత్ ఉమ్మేఉమ్మార రజిఇలా అన్నారు. ఈ ప్రపంచంలో నాపై ఎలాంటి కష్టము వచ్చినా నాకు ఎలాంటి పట్టింపు లేదు. నా కోసం దుఆ చేయడం జరిగింది. ఇదే నాకు చాలును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి ఇలా తెలిపారు. ఉహద్ యుద్ధంలో నేను కుడివైపు, ఎడమవైపు, ముందు వెనకాల ఎటు చేసిన కూడ వారే నన్ను కాపాడుటకు నా వద్దకు శత్రువులు చేరకుండా పోరాడుతూ కనిపించేవారు. ఉహద్ యుద్ధంలో హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజికు 12 గాయాలు అయ్యాయి. వాటిలో భర్చితో కూడిన గాయాలు మరియు ఖడ్గపు గాయాలు కూడ ఉన్నాయి. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 313-314, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)**

హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజిను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా పేర్కొన్నారు. " ఒక ముస్లిం మహిళ, ఆమే పేరు ఉమ్మేఉమ్మార. ఖడ్గమును చేతపట్టుకొని శత్రువులతో పోరాడుతూ, వారిని హతమార్చుతూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నారు. ఆ సమయంలో అబ్దుల్లాహ్ బిన్ ఖుమిఅ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయుటకు ముందుకు వస్తున్నాడు. ఈ ముస్లిం మహిళ వెంటనే ముందుకు వచ్చి ఆ దాడిని తాను అడ్డుకున్నది. వెంటనే తన ఖడ్గమును చేతపట్టి అతడిపై దాడి చేసింది. కాని అతడు రెండు కవచాలను ధరించిన పురుషుడు మరియు ఈమే బలహినత గల మహిళ. అందుకే ఆ దాడి లాభదాయకం కాలేదు. అందుకే ఇబ్నే ఖమియా అరుస్తూ, ముసల్మానుల వరుసలను చీల్చుకుంటూ ముందుకు వచ్చాడు. అనుచరులు అడ్డుకుంటున్నా కూడ చివరికి అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు చేరుకున్నాడు. చేరుకోవడంతో ఎంతో బలంగా, కఠినత్వంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై దాడి చేశాడు. ఆ దాడి వలన అనుచరుల గుండెలు ఆగినంత పని అయిపోయాయి. వీరుడైన తల్హా రజి వెంటనే మధ్యలోకి దూకి ఆ దాడిని తన అరచేతులతో అడ్డుకున్నాడు. కాని ఇబ్నే ఖమిఅ యొక్క ఆ ఖడ్గపు దాడి తల్హా రజి చేతులను కోస్తూ హుజూర్ (స) ప్రక్కకు పడింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఎలాంటి గాయం కాలేదు. ఎందుకనగా హుజూర్ (స) కూడ పై భాగంలో రెండు కవచాలను ధరించారు. పైగా వీరుడైన తల్హా రజి చేతులతో అడ్డుకోవడం వలన దాడి యొక్క తీవ్రత కూడ తగ్గిపోయింది. కాని ఆ దాడి ఒత్తిడి వలన హుజూర్ (స) సృహ తప్పి పడిపోయారు. ఈ తరుణంలో ఇబ్నే ఖమిఅ ఆనందంతో " నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను హతమార్చినాను అని నినాదాలు చేశాడు. ఇబ్నే ఖమిఅ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసి ఆనందపు నినాదాలు చేస్తూ వెనుదిరిగాడు. తనకు తాను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాను అని సంబరపడి పోయాడు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రిందపడిపోవడంతోనే హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ తల్హా రజిలు వెంటనే హుజూర్ (స)ను పైకి లేపారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలతో ఉన్నారనే విషయాన్ని ముసల్మానులు తెలుసుకున్నప్పుడు వారి వాడిపోయిన ముఖాలలో చిరునవ్వు చిగురించసాగింది. ఆ తరువాత నుండి యుద్ధ తీవ్రత కూడ నెమ్మది నెమ్మదిగా తగ్గిపోతు వచ్చింది. ఎందుకనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే వార్త విన్నందున ఖురైష్‌లు చల్లబడ్డారు. అందువలన వారు యుద్ధంను ప్రక్కన బెట్టి, ఇక తమ వారి మృతదేహాలను వెదుక్కోవడం మరియు అమరులైన ముసల్మానుల మృతదేహాల రూపురేఖలను చెరిపివేసే ప్రక్రియ వైపు ఆసక్తిని చూపారు. మరో వైపు అప్పటికే ముసల్మానులు కూడ చెల్లాచెదురైనారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి.ఎం.ఏ పేజి 496-497)**

యుద్ధంలో అబుసుఫ్యాన్‌తో సంభాషణల పరంపర జరిగినట్లు కూడ ప్రస్తావన గలదు. ఉహద్ యుద్ధం రోజున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింతో కలిసి పర్వతపు అంచుకు చేరుకొనుచుండుగా అవిశ్వాసులు కూడ హుజూర్ (స)ను అనుసరించ సాగారు. ఈ ఆంశాన్ని బుఖారిలో ఈ విధముగా గలదు. అబూ సుఫ్యాన్ ఈ విధముగా మూడుసార్లు గట్టిగా అరిచాడు. పైన ఉన్నవారిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నారా?. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడి ప్రశ్నకు సమాధానం ఇవ్వకూడదని అనుచరులకు సూచించారు. ఆ తరువాత అతడు మూడుసార్లు మీలో అబూ ఖహాఫా కుమారుడు అనగా అబూబకర్ ఉన్నాడా?. అని అరిచాడు. ఆ తరువాత మరల మూడుసార్లు మీలో ఇబ్నే ఖత్తాబ్ అనగా ఉమర్ రజి ఉన్నాడా? అని అరిచాడు. ఆ తరువాత అతడు తన జాతి ప్రజల వద్దకు తిరిగి వెళ్ళి వారితో వారందరు మరణించారు అని అన్నాడు. ఈ మాట విని హజ్రత్ ఉమర్ రజి తమను తాము అదుపు చేసుకోలేక పోయారు. అందుకే ఇలా సమాధానం ఇచ్చారు. ఓ అల్లాహ్ శత్రువా! దేవుని ప్రమాణం! నీవు అబద్ధం పలికావు. నీవు ప్రస్తావించిన పేర్లు గలవారందరు ప్రాణాలతోనే ఉన్నారు. మీకు నచ్చని, మీరు

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

మెచ్చుని ఎన్నో వాస్తవాలు ఇంకా చాలా ఉన్నాయి. ఇది కూడ బుఖారికి చెందిన కథనము. **(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వస్సిర్, బాబ్ మా యక్రఉ మినత్తనాజిఉ వల్ ఇఖ్తిలాఫ్ ఫిల్ హర్బ్)**

అందుకు అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు. ఈ యుద్ధం బదర్ యుద్ధానికి ప్రతీకారం. యుద్ధం అనేది మద్దెల వంటింది. కొన్ని సార్లు ఒకరికి విజయం లభిస్తుంది, కొన్ని సార్లు మరొకరికి విజయం లభిస్తుంది. మీ మృతులలో కొందరివి చెవులు, ముక్కులు కత్తిరించి ఉండడాన్ని మీరు చూస్తారు. అనగా మృతదేహాలతో చెలగాటం అడినారు. అతడు మరల ఇలా అన్నాడు. నేను అలా చేయమని ఎవరిని ఆదేశించలేదు మరియు అలా చేయడాన్ని నేను చెడుగా కూడ భావించలేదు. ఆ తరువాత అతడు ఈ దుష్ట పదాలను పలికాడు. ఊలు హుబల్, ఊలు హుబల్. హుబల్‌కు జై, హుబల్‌కు జై. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఎంటి ఇప్పుడు కూడ మీరు సమాధానం ఇవ్వరా?. అప్పుడు అనుచరులు ఓ రసూలుల్లాహ్ ! మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. **అల్లాహు ఆఅలా వ అజల్లా** అనగా అల్లాహ్‌యే అందరి కంటే గొప్పవాడు, వైభవంతుడు. మరల అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు. ఉజ్జా పేరుగల విగ్రహం మాకు ఉన్నది. మీకు ఎలాంటి ఉజ్జా లేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ నినాదంను వినగానే ఇలా అన్నారు. మీరు ఎందుకు అతని మాటకు సమాధానం ఇవ్వడం లేదు?. హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా తెలిపారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. **అల్లాహు మౌలానా వలా మౌలా లకుం.** అనగా అల్లాహ్ మాకు సహాయకుడు. మీకు ఏ సహాయకుడు లేడు.

**(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వ స్సిర్, బాబ్ మా యక్రహు మినల్ తనాజిఅ వల్ ఇఖ్తిలాఫ్ ఫిల్ హర్బ్...... హదీస్ 3039)**

ఆ తరువాత అబూసుఫ్యాన్ గట్టిగా అరుస్తూ ముసల్మానులతో ఇలా అన్నాడు. వచ్చే సంవత్సరం బదర్ మైదానంలో మనం మరల కలుసుకుందాం. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో ఒకరితో ఇలా అన్నారు. హాం మేము మరియు మీరు కలుసుంటామని వాగ్దానం చేస్తున్నాము. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 333, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు. " అటువైపు ముసల్మానులు తమ వారి గాయాలకు చికిత్స చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఇటువైపు అనగా క్రింద యుద్ధ మైదానంలో మక్కాకు చెందిన ఖురైష్‌లు ముస్లిం అమరుల మృతదేహాలను ఎంతో క్రూరముగా కోసివేయడం వంటి పనులు చేయసాగారు. మృతదేహాలను గుర్తించకుండా కోసివేసే దుర్మార్గపు ఆచారము క్రూరత్వపు చివరి స్థాయి వరకు ఆచరించారు. ముస్లిం అమరుల మృతదేహాలతో మక్కాకు చెందిన క్రూరపు జంతువులు వారి మనస్సుకు తోచినట్లుగా వ్యహరించారు. ఖురైష్‌లకు చెందిన మహిళలు ముసల్మానుల చెవులను, ముక్కులను కోసివేసి హారముగా మలిచి మెడలో వేసుకున్నారు. అబూసుఫ్యాన్ భార్య హిందా హజ్రత్ హంజా రజి గారి కాలేయంను బయటికి తీసి నమిలి ఉమ్మివేసింది. మొత్తానికి సర్ విలియం మయూర్ తెల్పినట్లుగా " ముసల్మానుల మృతదేహాలతో ఖురైష్‌లు అత్యంత పాశవికముగా వ్యవహరించారు". మక్కాకు చెందిన నాయకులలో కొందరు చాలా సమయం వరకు యుద్ధ మైదానంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతదేహం కోసం వెతికారు. ఆ దృశ్యాన్ని చూడడానికి వారి కన్నులు ఎంతో ఉత్సాహంతో అన్వేషించసాగాయి. కాని దేనినైతే వారు చూడకూడదో దానిని వారు చూడలేక పోయారు. " అలా జరుగనే జరుగదు. ఎందుకనగా హుజూర్ (స) అక్కడ లేరు. చాలా సమయం వరకు వెతికిన తరువాత నిరుత్సాహం , నిస్సహాయతతో అబూసుఫ్యాన్ తమ కొంత మంది అనుచరులతో ముసల్మానులు సేదతీరుతున్న కనుమ వైపు వెళ్ళాడు. ఆ కనుమకు అత్యంత సమీపంనకు చేరుకొని గట్టిగా ఇలా అరిచాడు. ఓ ముసల్మానులారా! మీలో ముహమ్మద్ (స) ఉన్నారా?. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీలో ఎవ్వరు కూడ సమాధానం ఇవ్వకండి! అని అనుచరులను సూచించారు. అందువలన అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం మౌనంగా ఉండిపోయారు. ఆ తరువాత అతడు అబూబకర్ రజి మరియు ఉమర్ రజిలను గూర్చి అడిగాడు. అప్పుడు కూడ హుజూర్ (స) సూచన మేరకు ఎవ్వరు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అందుకు అతడు గట్టిగా ఎంతో గర్వముగా " వీరందరు మరణించారు. ఎందుకనగా ఒకవేళ వారు ప్రాణాలతో ఉన్నట్లైయితే తప్పకుండా సమాధానం ఇచ్చేవారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి సహనంను పాటించలేక పోయారు. అందువలన వారు ఒక్కసారిగా ఇలా అన్నారు. ఓ అల్లాహ్ శత్రువా! నీవు అబద్ధం పలుకుతున్నావు. మేమందరం ప్రాణాలతో ఉన్నాము. అల్లాహ్ తాలా మా చేతుల ద్వారా మిమ్ములను నామరూపాలు లేకుండా చేయును. " అని పలికారు. అబూ సుఫ్యాన్ హజ్రత్ ఉమర్ రజి మాటలను గుర్తించి ఇలా అన్నాడు. ఉమర్ నిజం చెప్పు ముహమ్మద్ (స) ప్రాణాలతో ఉన్నారా? . హజ్రత్ ఉమర్ రజి అవును అవును అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రాణాలతో ఉన్నారు, నీ మాటలన్నింటిని వింటున్నారు అని సమాధానం ఇచ్చారు. అబూ సుఫ్యాన్ తన గొంతును తగ్గించుకొని ఇలా అన్నాడు. అలాగైనచో ఇబ్నే ఖమిఅ అబద్ధమాడినాడు. ఎందుకనగా నేను నిన్ను అతని కంటే సత్యవంతుడిగా ఎరుగుదును. ఆ తరువాత అబూసుఫ్యాన్ ఇంకా గట్టిగా అరుస్తూ ఇలా అన్నాడు. **ఉఉలు హుబల్** అనగా ఓ హుబుల్ ! నీవు గొప్పవాడివి. అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన ప్రకారంగా మౌనంగా ఉండిపోయారు. ఎందుకంటే హుజూర్ (స) ముందు నుండి మౌనంగా ఉండమని సూచిస్తూ వచ్చారు. కాని ఈ సారిఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పేరు ప్రస్తావించినప్పుడు మౌనంగా ఉండమని ఆదేశించినప్పటికి ఇప్పుడు అల్లాహ్ కు భిన్నముగా ఒక విగ్రహంను పొగడడంను చూసి ఆగ్రహానికి గురై "మీరెందుకు సమాధానం ఇవ్వడం లేదు " అని అడిగారు. అందుకు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలు ఓ రసూలుల్లాహ్ (స)! మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. హుజూర్ (స) " **అల్లాహు అఅలా వ అజల్ల** " అనగా వైభవం, మహోన్నత కేవలం అల్లాహ్‌కే చెందుతాయి అని సమాధానం ఇవ్వండి అని తెలిపారు. అప్పుడు అబూసుఫ్యాన్ **లనల్ ఉజ్జా వలా ఉజ్జా లకుం** అనగా మాకు ఉజ్జా ఉన్నాడు. మీకు ఏ ఉజ్జా లేదు అని అరిచాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో " **అల్లాహు మౌలానా వలా మౌలా లకుం"** అనగా ఉజ్జా ఎవరు?. మాకు తోడుగా అల్లాహ్ ఉన్నాడు. అతడే మాకు సహాయకుడు. కాని మీకు తోడుగా ఏ సహాయకుడు లేడు అని సమాధానం ఇవ్వండి అని సూచించారు. ఆ తరువాత అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు. యుద్ధం ఒక మద్దెల వంటింది. కొన్ని సార్లు ఒకవైపు మ్రోగుతుంది. కొన్ని సార్లు మరొక వైపు మ్రోగుతుంది. మొత్తానికి ఈ రోజు బదర్ రోజుకు ప్రతీకారపు రోజుగా భావించుము. మీరు యుద్ధ మైదానంలో కత్తిరించబడిన మృతదేహాలను చూసేదరు అని కూడ అన్నాడు. నేను అలా చేయమని ఆదేశించలేదు. కాని నాకు ఆ విషయం తెలిసినప్పుడు వారు చేసిన పని నాకు చెడుగా కూడ అనిపించలేదు. మాకు మరియు మీకు వచ్చే సంవత్సరం కూడ ఈ రోజులలోనే బదర్ మైదానంలో మరల యుద్ధం జరుగునని వాగ్దానంచేస్తున్నాము. ఒక అనుచరుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం " అయితే మంచిది, మేము కూడ అంగీకరిస్తున్నాము" అని సమాధానం ఇచ్చారు. ఇలా అరిచిన తరువాత అబూసుఫ్యాన్ తన వారిని తీసుకొని క్రిందికి దిగి వచ్చాడు. ఆ తరువాత త్వరగా ఖురైష్‌ల సైన్యాన్ని తీసుకొని మక్కా మార్గంను అనుసరించాడు. "


మరల వారు రజి ఇలా వ్రాసారు. "ఇదొక విచిత్రమైన సంఘటన. ఖురైష్‌లకు ఆ సమయంలో ముసల్మానులపై విజయం చేకూరింది. బాహ్యాముగా చూసినచో వారు వారికి లభించిన విజయంతో ఇంకా లాభాన్ని పొందే అవకాశంను కల్గియున్న వారు. మదీనాపై దాడి చేసే అవకాశం కూడ వారి కోసం తెరిచే ఉంది. కాని దేవుని మహత్యం చూడండి!. అప్పటికే ఖురైష్‌ల మనస్సులు విజయం లభించినా కూడ లోలోపల భయభ్రాంతులతో కొట్టుమిట్టాడుతున్నాయి. వారు ఉహద్ మైదానంలో లభించిన ఆ విజయాన్నే తమ అదృష్టముగా భావించారు. అందుకే త్వరత్వరగా మక్కా కు తిరిగిపోవడమే ఉత్తమమని భావించారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం ఇంకా ముందు జాగ్రతలను పాటిస్తూ వెంటనే అనుచరులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఖురైష్‌ల సైన్యం వెనకాల పంపించారు. ఈ బృందంలో హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు కూడ ఉన్నారు. ఇది బుఖారికి చెందిన కథనము. కాని సాధారణ చరిత్రకారులు మాత్రం ఈ విధముగా పేర్కొన్నారు. హుజూర్ (స) హజ్రత్ అలీ రజిను మరికొన్ని కథనాల ప్రకారం హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి ను ఖురైష్‌ల వెనకాల పంపించారు. వారిని పంపి ఖురైష్‌లు మదీనాపై దాడి చేయాలనే ఏదైన ఆలోచనను కల్గియున్నారో తెలుసుకోవాలని భావించారు. హుజూర్ (స) వారితో ఇలా అన్నారు. ఒకవేళ

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**

**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

ఖురైష్‌లు ఒంటెలపై స్వారి చేస్తూ గుర్రాలను ఖాళీగా వదిలి వేసినచో వారు మక్కాకు బయలు దేరుచున్నట్లు భావించుము. వారి మనస్సులో మదీనాపై దాడి చేయాలనే ఆలోచన లేదు అని గ్రహించుము. ఒకవేళ వారు గుర్రాలపై స్వారి చేస్తున్నచో వారి ఆలోచనలు సరిగా లేవని భావించవలెను. మరల హుజూర్ (స) వారికి పదే పదే తెలిపారు. ఒకవేళ ఖురైష్‌ల సైన్యం మదీనాపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నచో వెంటనే ఆ సమాచారమును నాకు తెలియజేయుము. ఆ సమయంలో హుజూర్ (స) ఎంతో ఉత్సాహంగా ఇలా అన్నారు. ఒకవేళ ఖురైష్‌లు ఈ సమయంలో మదీనాపై దాడి చేసినచో దేవుని ప్రమాణం! మనం వారిని ఎదుర్కొని వారికిఇ వారి దాడులకు ప్రతీకార ఫలితమును రుచి చూపించెదము. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన రాయభారి హుజూర్ (స) ఆదేశానుసారం వెళ్ళాడు. చాలా త్వరగా తిరిగి వచ్చి ఖురైష్‌ల సైన్యం మక్కావైపు వెళ్ళుతున్న సమాచారంను అందించాడు. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 498-500)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడినందున స్పృహ కోల్పోయి క్రిందపడిన విషయంను, ఆ తరువాత జరిగిన సంఘటనలను గూర్చి ఇలా తెలియజేశారు. " కొంత సమయం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్పృహ వచ్చింది. ముసల్మానులు మరల ఏకం కండి అని పిలుపునివ్వడం కోసం అనుచరులు నలువైపుల మనుషులను పంపారు. చెల్లాచెదురైన సైన్యం మరల ఏకం కావడం మొదలైనది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తీసుకొని పర్వతపు ఒక కనుమ వైపు వెళ్ళారు. ఆ పర్వతపు కనుమలో మిగిలిన కొద్దిగొప్ప సైన్యం నిలబడి ఉండడాన్ని చూసిన అబూసుఫ్యాన్ చాలా బిగ్గరగా అరిచాడు. మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చినాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూసుఫ్యాన్ పలుకుకు ఎలాంటి సమాధానంను ఇవ్వలేదు. అందుకు కారణం శత్రువు వాస్తవాన్ని తెలుసుకొని మరల మెరుపు దాడి చేసి గాయపడిన ముసల్మానులను మరల శత్రువులకు ఎరగా కానివ్వకుండా చూడాలనుకున్నారు. ఎప్పుడైతే ఇస్లామీయ సైన్యం నుండి పై అరుపు ఎలాంటి సమాధానం రాకపోవడంతో అబూసుఫ్యాన్ తన ఆలోచనను సరైనదిగా భావించాడు. అందుకే అతడు ఇంకా బిగ్గరగా " మేము అబూబకర్‌ను కూడ హతమార్చినాము" అని అరిచాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధమైన సమాధానంను ఇవ్వకూడదని అబూబకర్ రజికు ఆదేశించారు. ఆ తరువాత అబూ సుఫ్యాన్ మేము ఉమర్‌ను కూడ హతమార్చినాము అని అరిచాడు. అందుకు ఉడుకు రక్తం గల హజ్రత్ ఉమర్ రజి " మేమందరం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రాణాలతోనే ఉన్నాము. మీతో పోరాడుటకు సిద్ధముగా ఉన్నాము అని సమాధానం ఇవ్వాలనుకున్నాడు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఇంకా బాధలోకి పడవేయకుము, మౌనంగా ఉండుము అని ఆదేశించారు. అందువలన అన్యారాధులకు కల్గిన నమ్మకం ఏమిటనగా " ఇస్లాం ప్రారంభించిన వారిని, వారి కుడి ఎడమ భుజస్కంధాల వంటి వారిని కూడ తాము హతమార్చినాము " కావున అబూసుఫ్యాన్ మరియు అతని మిత్రులు ఆనందంతో **ఉఉలు హుబల్ ఉఉలు హుబల్** అని నినాదించారు. అనగా మా గౌరవప్రదమైన హుబల్ విగ్రహమే గొప్పది. అది ఈ రోజు ఇస్లాంను అంతం చేసింది. " హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " తమ మరణ వార్త, హజ్రత్ అబూబకర్ రజి మరణ వార్త, హజ్రత్ ఉమర్ రజి మరణ వార్త విన్న తరువాత " తద్వారా గాయాల పాలై ఉన్నటు వంటి ముసల్మానులపై అన్యారాధుల సైన్యం తిరిగి మరల దాడి చేయవచ్చునని, పిడికెడు ముసల్మానులు వారి చేతిలో అమరులవుతారని భావించి మౌనంగా ఉండమని ఆదేశించిన ఆ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంయే ఇప్పుడు ఏకేశ్వరుడైన అల్లాహ్ వైభవపు అంశం రాగానే, విగ్రహాల నినాదంను మైదానంలో నినాదింపజేయగా, హుజూర్ (స) ఆత్మ కొట్టుమిట్టాడిపోయింది. అందువలన హుజూర్ (స) ఎంతో ఉద్వేగముగా అనుచరుల వైపు చూస్తూ మీరు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. అందుకు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలు ఓ రసూలుల్లాహ్ ! మేము ఏమని సమాధానం ఇవ్వాలి అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. అల్లాహు అఅలా వ అజల్లా, అల్లాహు అఅలా వ అజల్లా అనగా హుబల్ వైభవం గొప్పదని మీరు అబద్ధమాడుచున్నారు. ఇది మీరు ఆడుచున్న అబద్ధం. **అల్లాహు వాదహు లా షరీక** యే గౌరవనీయుడు, వైభవంతుడు.

మొత్తానికి ఈ విధముగా హుజూర్ (స) తాము ప్రాణాలతో ఉన్నామనే విషయాన్ని శత్రువుల వరకు చేరునట్లు చేశారు. ఇంతటి ధైర్యవంతమైన, సాహసవంతమైన సామాధానంను వినగానే అది అన్యారాధులపై ఎంతటి ప్రభావంను చూపిందనగా శత్రువుల ఊహగానలన్నింటిని మట్టిలో కలిపి వేశాయి. వారి ముందు పిడికెడు గాయాలతో ఉన్నటు వంటి ముస్లింలు ఎదరు నిలబడినా, వారిపై దాడి చేసి వారి ఆనవాళ్ళు లేకుండా చేసినా కూడ ఈ విధానం ఆయా కాలం దృష్ట్యా సరైనవే అయినప్పటికి వారు మరల దాడి చేయుటకు ధైర్యం చేయలేక పోయారు. పైగా వారికి లభించిన విజయాన్ని అంతే ఉత్సాహంగా ఆస్వాధిస్తూ వారు మక్కా వైపు తిరిగి వెళ్ళిపోయారు.

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 252-253)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి విభిన్న కోణాలలో ఈ ఘటనను వివిధ ప్రాంతాలలో ప్రస్తావిచారు. వాటిని ఇన్షా అల్లాహ్ వచ్చే వారం ప్రస్తావించుతాను.

ఇప్పుడు నేను ఏ విధముగానైతే సాధారణముగా దుఆల కోసం సూచించినట్లుగా ఫలస్తీనీయుల కోసం , పరిస్థితులు చక్కబడడం కోసం దుఆలు చేస్తూనే ఉండండి.

గాజాలో యుద్ధంను నిలిపివేయుటకు ప్రయత్నిస్తున్నట్లుగా వినడం జరుగుతుంది. బహుశా ఇజ్రాయీల్ దేశం కూడ ఈ అంశాన్ని అంగీకరించవచ్చును. కాని లిబ్నాన్ సరిహద్దులో మాత్రం యుద్ధం చెలరేగే అవకాశాలు అధికముగా ఉన్నాయి. దాని ప్రభావం తిరిగి వెస్ట్ బంక్‌కు చెందిన ఫలస్తీనీయులపై పడుతుంది. పాశ్చాత్యా దేశాలలో న్యాయబద్ధత అనేది మచ్చుకు కూడ కనిపించడం లేదు. ఇప్పుడు వారి దేశాలకు చెందిన రచయితలు కూడ దౌర్జన్యం హద్దులు మీరిపోతుందని స్పష్టముగా వ్రాస్తున్నారు. అమెరికా నాయకులు తమ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవడానికి యుద్ధానికి ఆజ్యం పోస్తున్నారు. వీటి వలనే వారి ఆధాయం పెరుగుతూ ఉంటుంది. ఎందుకనగా వారి ఆయుధాల కంపెనీలు ఎక్కువ ఆయుధాలను ఉత్పత్తి చేస్తాయి. ఇప్పుడు వారి దేశ విశ్లేషకులు కూడ ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. అమెరికా తన ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవడం కోసం యుద్ధాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచంలో అల్లరులు, అలజడులను సృష్టిస్తున్నది. దేవుని శిక్ష నుండి వీరు తప్పించుకోలేరని వీరు మర్చిపోతున్నారు.

అహ్మదీయులు తప్పకుండా తమ దుఆల ద్వారా , సంప్రదింపుల ద్వారా ఈ వినాశనం నుండి కాపాడే ప్రయత్నంలో తమ వంతు బాధ్యతను నెరవేర్చాలి.

కొన్ని రోజుల క్రితం వచ్చిన వార్త ప్రకారంగా యుఎన్ కు చెందిన సహాయ సంస్థలైన అమెరికా మరియు యు.కే వంటి దేశాలు ఫలస్తీనీయులకు ఆర్థిక సహాయం చేయడం నిలిపివేశాయి. ప్రభుత్వానికి చెందిన 11 లేదా 12 మంది హమాసీయులతో కలిసినట్లు, వారిని ప్రోత్సహించినట్లుగా భావించి, ఈ కారణంగా ఫలస్తీనీయులకు సహాయాన్ని అందించడానికి తిరస్కరించారు. ఇది కూడ ఒకరకమైన దౌర్జన్యం. ఇది కేవలం వారిని నిశ్చేష్టులుగా మార్చడం కోసమే. అంతకు మించి మరేమి లేదు. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ఒకవేళ పాశ్చాత్యా దేశాలు ఆర్థిక సహాయాన్ని నిలిపి వేసినచో ఆయిల్ సంపదలు ఉన్నటు వంటి ముస్లిం దేశాలు మేము సహాయం చేయడానికి ముందుకు వస్తున్నాము అని ప్రకటించినట్లుగా వార్తలు ఎందుకు రావడం లేదు. ఎందుకనగా ఒకవేళ సహాయం చేసినచో ఫిబ్రవరి తరువాత నుండి మేము ఎలాంటి సహాయంను వారికి అందించమని యుఎన్‌కు చెందిన సంస్థలు ప్రకటించాయి.

మొత్తానికి అల్లాహ్ తాలా ఈ ముస్లిం దేశాలకు తమ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును కల్గించుగాకా!. ప్రపంచంలో నెలకొన్ని ఈ అల్లరులు అలజడులు అంతమొందుగాకా!. అక్కడ మన ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడిని బంధిచేయడం వలన లేదా దాచిపెట్టడం వలన అనారోగ్యమును గురిఅయ్యారు. కాని సరైన వైద్యం అందక వారు మృతిచెందారు. వివరాలు చాలా కష్టముగా లభిస్తాయి. మొత్తానికి కష్టాలలో చిక్కుకున్న అక్కడి ప్రజల కోసం తప్పకుండా దుఆలు చేస్తూ ఉండండి. పూర్తి వివరాలు లభించిన తరువాత ఇన్షా అల్లాహ్ మృతుడి పరోక్ష జనాజ నమాజ్‌ను చదివించుతాను.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. తమ స్వప్రయోజనాల కోసం వారు ఎల్లప్పుడు అహ్మదీయులను టార్గెట్ చేస్తుంటారు. అదే విధముగా కొన్ని తీవ్రవాద సంస్థల నుండి కూడ జమాఅత్ ఆపద ఉన్నది. జమాఅత్‌కు , జమాఅత్ సభ్యులకు అన్ని చోట్ల రెట్టింపు ఆపదలున్నాయి. ఒకటి నగరవాసులుగా, రెండవది అహ్మదీయులైనందున. రబ్వా మరియు ఇతర ప్రాంతాల అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారందరిని తమ రక్షణలో కాపాడుగాకా!. దుష్టుల దుష్టత్వంలను వారిపైనే పడునట్లు చేయుగాకా!. అల్లాహ్ తాలా అన్ని దేశాలలో ఉన్నటు వంటి అహ్మదీయులను కాపాడుగాకా!. ఈ ప్రపంచీకులు వాస్తవాన్ని గ్రహించి అల్లాహ్ తాలా వైపు వచ్చుదురు గాకా!. ఇంతకు మించి వారికి మరెలాంటి మార్గం లేదు. అల్లాహ్‌ను గుర్తించడంలోనే వారికి జీవితం గలదు. అల్లాహ్ తాలా అవతరింప జేసిన వారిని స్వీకరించునట్లు చేయును గాకా!. అల్లాహ్ తాలా వారికి అట్టి భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర. పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారి (అ) కి ఉన్నటు వంటి అభిమానం మరియు పవిత్ర ఖుర్ఆన్‌కు అందించిన సేవ.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

గౌరవనీయులైన సభాధ్యక్షులు, సభకు విచ్చేసిన శ్రోతలందరికి అస్సలాము అలైహికుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. నేటి ఈ శుభప్రదమైన సమావేశంలో ఈ భవిధీయుడు " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర. పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారి (అ) కి ఉన్నటు వంటి అభిమానం మరియు పవిత్ర ఖుర్ఆన్‌కు అందించిన సేవ" అనే శీర్షికపై ఉపన్యసించుటకు మీ ముందు నిలబడ్డాడు.

ధార్మిక చరిత్రలోని 19 వశతాబ్దపు మధ్య చివరి కాలం మరియు 20 శతాబ్దపు ప్రారంభకాలంనకు చాలా ప్రాముఖ్యత గలదు. ఈ కాలంలో భారతదేశ ఉపఖండంలో ఒకవైపు ప్రముఖ మతాల మధ్యలో ఎంతో తీవ్రముగా, పూర్తి కంకణ కట్టుతో సిద్ధాంతపరమైన యుద్ధం జరుగుతుండగా మరోవైపు విజ్ఞాన పరిశోధనలు మరియు నూతన ఒరవడిని అలవర్చుకున్న సాంప్రదాయాల వలన మత ప్రాతిపదికలు మరియు జీవన విధానాలు చాలా వేగంగా పరివర్తనం చెందసాగాయి. ఒకవైపు క్రైస్తవం, బ్రహ్మ సమాజ్, ఆర్యసమాజ్‌లు ఇస్లాంపై దండయాత్రలు చేయుచుండగా మరోవైపు ముసల్మానులు ఏ పరిస్థితులలో ఉన్నారనగా వారి అసంఖ్యాకమైన ఉలమాలు ఈ బాహ్య దండయాత్రలు తమకు పట్టవన్నట్లుగా, అంతర్గత కలహాలు, వర్గవిభేధాల తగాదలే తమకు మోక్షాన్ని చేకూర్చుతాయని భావించి కూర్చిండి పోయారు. వారి దృష్టిలో ఇస్లాంధర్మపు నలు అంచులలో ముసల్మానులు అంతర్గత అలలకు చిక్కి కొట్టుకొనుచూ ముక్కలు ముక్కలు కావడం మరియు రక్తాను ప్రవహింపజేయడమే జిహాద్‌గా పేరుపొందెను. ఒకరి జుట్టు ఒకరు పట్టుకున్న ఈ వర్గీయులే గాకుండా మరోవైపు పేరుగాంచిన ఉలమాలు నిఖాహ్, ఫాతిహ ఖానియాఁల మిఠాయిలు, యూసూఫ్ జులైఖా మరియు మలక సబా కథలను, స్వర్గపు అందచందాల వర్ణణలు, వాగ్దానాలతో గ్రామీణ ప్రాంతాల ముసల్మానుల హృదయాలను రంగుల వల్లికలతో మైమరి పించసాగారు. ఇస్లాం, పవిత్ర ఖుర్ఆన్ ఏ మవుతున్నాయి? మన ప్రియతమ నాయకుడు, దైవసన్నిహితులు హజ్రత్ ముహమ్మద్ అరబీ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలాంటి దుర్మార్గపు, నిసిగ్గు దాడులు చేస్తున్నారు అనే అంశాలను గూరి వారి జిన్నాతులకు కూడ సమాచారం లేదు. కేవలం కల్పిత కథనాలను విస్తరింపజేయుటలోనే వారు ఎల్లప్పుడు మునిగి పోయేవారు.

ఇస్లాం కొరకు చింతించు, ఆందోళన చెందు, బాధించు ఆ కాలంలో అహ్మదియ్యత్ తేజస్సు ప్రకాశించింది. ఖాదియాన్‌కు చెందిన ఈ పవిత్రమైన నగరంలో ఆ కాలంలో ఒక పట్టుదల మరియు వైభవోపేతుడైన సంస్కర్త జన్మించారు. వారు ఇంత చిన్న మరియు విజ్ఞాన రహిత ఈ పరిసరల్లలో తమ జీవితపు 40 వసంతాలను తమ పూర్వికుల ఒక కోటిలో లేదా చిన్నపాటి మస్జిద్‌లోని ఒక మూలకు మౌనంగా, చింతనతో, ఆందోళన, ఆలోచన మరియు అధ్యాయణాలతో గడిపారు. తన ఆధ్యాత్మికత వలన 1300ల సంవత్సరాల పూర్వం ప్రపంచమంత ఎంతో వైభవముగా ప్రకాశించినట్టి ఇస్లాం యొక్క తేజోవంతమైన ముఖానికి నేడు దుమ్ముతూళి పట్టిపోవడాన్ని వారు చూశారు. ఫలితముగా వారి మనస్సులో కల్గిన బాధ ఎగిరి ఎగిరి పడుతూ బయటికి వెళ్ళుటకు మార్గంను అన్వేషించసాగింది. కాని వారు ఆ బాధను మనస్సులోనే దాచుకున్నారు. అలా వారి ఆ బాధమొత్తం ఒక రూపాన్ని దాల్చుకొని లావా వలే మారిపోయింది. అదే విధముగా కాగితపు లక్షణంపై విస్తరించి చివరిగా బరాహీనే అహ్మదియ్యాగా రూపాన్ని పొందింది.

బరాహీనే అహ్మదియ్య అనగా ఏమిటి?. ఇస్రాఫీల్ దేవదూత శంఖం. అది ధార్మిక ప్రపంచాన్ని కదిలించింది. భారతదేశపు నలుమూలలో చాలా కాలం నుండి నిద్రలో మునిగిన ముసల్మానులు మేల్కొవడం ప్రారంభించారు. ముహమ్మద్ (స) తోటలో పూలు విరబూస్తున్నాయనే సంభాషణలు చేసుకోసాగారు. బరాహీనే అహ్మదియ్య ప్రచురించడం వలన ముసల్మాను లందరు హర్షంను వ్యక్తపరిచారు. పండుగ చేసుకోసాగారు. నలువైపుల నుండి ప్రశంసలు, ఆశీర్వాదాలు పంపసాగారు. గత 13 శతబ్దాలలో బరాహీనే అహ్మదియ్య రచయిత ఇస్లాంకు చేసిన సేవలు మరెవ్వరు కూడ చేయలేదని వ్రాసారు. మరొకరు దేవుని కొరకు మీరు మసీహ్‌గా అవతరించుమని దుఆలు ఇచ్చారు. మొత్తానికి బరాహీనే అహ్మదియ్య ఖుర్ఆన్ ఆధారాలతో కూడిన ఒక ఇస్లామీయ ఇన్సైక్లోపీడియాగా నిలిచింది. ముస్లిం విజ్ఞావేత్తలలో చాలా ఆధారణను సంపాదించుకున్నది. అదే సమయంలో ఇస్లాం శత్రువుల ఇళ్ళలో శోఖాన్ని మిగిలించిది.

శ్రోతలారా! వీరు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు చేసిన భవిష్యవాణిలో పేర్కొనబడిన ఫారిస్ వ్యక్తియే. అనగా లౌకానల్ ఈమాను ఇందస్సురయ్యా లనాలహు రిజాలున్ అవ్ రజులున్ మిన్ హావులాయి. (బుఖారికితాబు తఫ్సీరు, జుమా అధ్యాయం, ముస్లిం)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: "ప్రళయకాలంలో పవిత్ర ఖుర్ఆన్ (బోధనలు) భూమండలంపై నుండి పైకి తీసుకోబడును. ఖుర్ఆన్ విజ్ఞానం కనుమరుగైపోవును. మూర్ఖత్వం విస్తరించును. విశ్వాస ఉత్సాహం, మాధుర్యం మనస్సులో నుండి మాయమైపోవును. మరల ఆ అహదీస్‌లలో మరొక హదీస్ కూడ గలదు. అనగా విశ్వాసం కృతీక నక్షత్రం వరకు చేరుకున్నా కూడ అనగా ఈ భూమండలం పై నుండి నామరూపాలు లేకుండా పోయినా కూడ ఫారసీయులకు చెందిన ఒక వ్యక్తి తమ చేతిని చాపి దానిని కృతీకా నక్షత్రము నుండి తిరిగి తీసుకవచ్చును. కావున ఈ హదీస్ ద్వారా స్పష్టముగా తెలియున దేమనగా ఇతర హదీస్‌లలో పొగవలే పేర్కొనబడిన మూర్ఖత్వం, అవిశ్వాసం, అన్యాయం ఎప్పుడైతే ఈ ప్రపంచంలో విస్తరించునో, అప్పుడే నిజమైన విశ్వాసం ఆకాశాన్ని అంటుకున్నటుగా కనుమరుగైపోవును. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ ఒకవిధముగా అల్లాహ్ తాలా వైపు ఎత్తుకోబడినట్లుగా వదిలివేయబడును. అని అర్థం చేసుకోవచ్చును. "

(ఇజాలే అవ్‌హాం, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 455)

మరల ఇలా తెలిపారు: " ఈ పరిస్థితులు నెలకొన్నప్పుడు ఫారసీయులకు చెందిన ఒక వ్యక్తి ముందుకు వచ్చి అతడు ధర్మమును నూతనముగా స్థాపించును, అదే విధముగా ధర్మము, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను క్రొత్తగా ప్రారంభించును. పవిత్ర ఖుర్ఆన్ వైభవాన్ని, మరిచిపోయిన మార్గదర్శకాలను, కృతీకా నక్షత్రముపై ఉన్నటు వంటి విశ్వాసాన్ని మరల ఈ ప్రపంచంలో వ్యాపింపజేయును. "

ఒక ఇస్లాం సేవకుడిగా తన అవతరణ ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" మట్టిలో మరుగుపడిన ఖజానాలను ప్రపంచం ముందు బహిర్గతం చేయుటకు,అమూల్యమైన వజ్రవైడుర్యాలపై ఆపాదించబడిన అపవిత్ర ఆరోపణల బురదనుండి వాటిని శుభ్రముచేసి, పవిత్రముగా మర్చుటకు అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేశాడు. ప్రతీ నీచుడి ఆరోపణలను, అపనిందలను దూరం చేసి పవిత్రముగా మల్చుటకు నేడు దేవుడు ఎంతో పౌరుషంతో ఉన్నాడు. "(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 38, 2003)

అల్లాహ్ తాలా నుండి అనుగ్రహించబడిన ఖుర్ఆన్ వాస్తవాలు, విజ్ఞతల ద్వారా ఒకవైపు వారు ఇతర మతాల సిద్ధాంతాలు మసీహ్ ప్రాణాలతో ఉండడం, త్రిఏక సిద్ధాంతం, దైవకుమారుడు మసీహ్, పాప పరిహారం, పునర్జన్మ, ప్రాచిన ఆత్మలు మరియు పదార్థాలు వంటి వాటిని ఖండించారు. మరోవైపు ముసల్మానుల తప్పుడు సిద్ధాంతాలను సంస్కరిస్తూ మసీహ్ మరణం, ప్రవక్తుత్వ కొనసాగింపు, ప్రవక్తల గౌరవం. మసీహ్ అవతరణ వంటి అంశాలను పవిత్ర ఖుర్ఆన్ ఆధారాలతో వివరించారు. అదే విధముగా ముసల్మానులలో వ్యాపించిపోయినా దురాచారములను కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా ధర్మకర్తగా, న్యాయాధికారిగా అంతమొందించారు. అల్లాహ్ తాలా వారికి పవిత్ర ఖుర్ఆన్‌కు ప్రతి రూపంగా అనర్గళమైన, స్పష్టమైన అరబి బాషను నేర్పించాడు. ఫలితముగా వారు సుమారు 20 వరకు అరబి రచనలు చేశారు. ఆయా రచనలలో "ఏజాజుల్ మసీహ్" కూడ ఒకటి. ఈ పుస్తకంలో వారు (అ) ఫాతిహా అధ్యాయపు విశ్లేషణను పేర్కొన్నారు. హుజూర్ అలైహిస్సలాం ఈ విశ్లేషణను గూర్చి దైవవాణి ఆదేశము మేరకు ఈ విధముగా తెలిపారు:

"ఒకవేళ వ్యతిరేక పండితులు మరియు అధికారులు, ధర్మశాస్త్ర నిపుణులు మరియు వారి తండ్రులు, కుమారులు అందరు ఏకాభిప్రాయాన్ని కుదుర్చుకొని ఇలాంటి విశ్లేషణనకు ఉదాహరణను తీసుకరావడానికి ప్రయత్నించిన కూడ వారు ఎన్నడు తీసుకరాలేరు. " (ఏజాజ్‌యే మసీహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 56, భావరీత్య).

ఇంత వైభవోపేతమైన భవిష్యవాణిను ప్రకారం అరబ్ మరియు అరబ్బేతరులకు చెందిన ఏ పండితుడు, ఏ మేధావి అందుకు సమానముగా గ్రంథాన్ని రచించుటకు

సహించలేదు. వారు (అ) తమ 80కిపైగా పుస్తకాలలో ఖుర్ఆన్ కరీం యొక్క వాస్తవాలను, మహత్యములను, అద్భుతాలను, అంతర్గత అంశాలను గూర్చి ప్రస్తావించుతూ వచ్చారు. ఆయా అంశాల ఇతరుల ఏ ఒక్కరి విశ్లేషణలో మనకు కనిపించవు.

మరల వారు ఇలా తెలిపారు: నేను ఇంతకు ముందుకూడ వ్రాసాను. పవిత్ర ఖుర్ఆన్ యొక్క మహత్యములలో అధికభాగం దైవవాణుల ద్వారా నాకు తెలియజేయబడేవి. ఎలాంటి విశ్లేషణలలో కూడ వాటిని గూర్చిన ప్రస్తవనయే పేర్కొనబడలేదు. ఉదా॥ ఈ భవదీయుడికి తెలియజేయడమైన ఒక అంశంమేమనగా, ఆదం (అ) నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు గడిచినటు వంటి కాలం మొత్తం అల్ అసర్ అధ్యాయపు పదాల సంఖ్యను కూడినచో చంద్రుని లెక్కల ప్రకారం చంద్ర కాలం ప్రకారంగా నాకు తెలుపబడింది. అనగా 4740 సంవత్సరాల కాలం. పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఇంత సూక్ష్మమైన మహత్యమును గూర్చి ఏ విశ్లేషణలో ఉన్నదో మీరు చెప్పండి?. ”

(ఇజాలే అవ్హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 258)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణకు ముందు పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ యొక్క కొన్ని సూక్తులు రద్దు చేయబడినవి, మరి కొన్ని సూక్తులు రద్దుచేయబడాలి అనే అభిప్రాయం ముసల్మానులలో ఉండేది. అలా రద్దు చేయబడాలనే సూక్తులు ముసల్మానుల దృష్టిలో 500 వరకు ఉండేవి. సాధ్యమైనంత వరకు ఉలమాలు వాటిని ఇతర సూక్తులతో జోడించి వాటి సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేశారు. వారు వారి ప్రయత్నంలో చాలా వరకు సఫలీకృతులైనారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ సమయం వరకు ఈ సమస్య పూర్తిగా పరిష్కరించబడలేదు. చివరికి ఉలమాలు 5 సూక్తులు రద్దు చేయబడునవి అనే స్థాయికి చేరుకున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించారు.

ఈ క్రమంలోనే వారు ఇలా తెలిపారు:

“ మేము ఈ అంశంపై ఎంతో పటిష్టమైన విశ్వాసాన్ని కల్గియున్నాము. పవిత్రఖుర్ఆన్ ఆకాశం నుండి అవతరించునట్టి చివరి దైవ గ్రంథం. దాని ఏ చుక్క, బింధువు, ఆదేశాలు, పదాలు, హద్దులు, ఆజ్ఞాలు ఏవియును హెచ్చించబడవు, ఏవియును తగ్గించబడవు. అదే విధముగా నేడు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలు తగ్గించబడు, జోడించబడు, ఆదేశాలను మార్చునట్టి, పరివర్తనం చెందును అని తెల్పు ఏ వాణి కూడ అది దైవం నుండి అవతరించిన కాదని నేను తెల్పుచున్నాను. ఒకవేళ ఎవరైనా అలా ఆలోచించినచో మన దృష్టిలో వారు విశ్వాసుల జమాఅత్ నుండి బహిష్కరించ బడువారు, అవిశ్వాసులు, ద్రోహులు అనబడుతారు. ”

(ఇజాలే అవ్హాం, భాగం 1, పుట 170)

హజ్రత్ మియాం అబ్దుల్లాహ్ సన్నూరీ రజి గారి ఒక ఉల్లేఖనం గలదు. వారు ఇలా తెలిపారు:

“ఒకసారి నేను హజ్రత్ గారితో ఇలా విన్నవించుకున్నాను. హుజూర్ నేను ఖాదియాన్‌కు వచ్చినప్పుడు ఇతర అంశంలో అంతగా ప్రత్యేకత కనిపించకున్నా కూడ ఇక్కడికి వచ్చినప్పుడు మాత్రం అప్పుడప్పుడు కొన్ని సూక్తులకు క్రొత్త భావాలు వ్యక్తమవుతుండడాన్ని నేను గ్రహించాను. అంతేగాకా నా మనస్సులో భావాల ఒక మూటను కట్టి దానిపై విసిరి వేసినట్లుగా అనిపిస్తుంది. అప్పుడు హజ్రత్ గారు ఇలా సమాధానం ఇచ్చారు. పవిత్ర ఖుర్ఆన్ యొక్క అవగాహనతోనే నన్ను అవతరింపజేయడం జరిగింది. ఆ సేవయే నా బాధ్యతగా నిర్ణయించబడింది. కావున నాతో సాన్నిహిత్యంగా ఉండడం వలన ఇలాంటి ప్రయోజనాలే కల్గుతాయి. ”

(సీరతుల్ మహ్ది, భాగం 1, పుట 90)

ఇప్పుడు నేను హుజూర్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్రలో పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం అనే ఆంశంను గూర్చి నేను మీ మందు ప్రస్తావించుతాను. హజ్రత్ మసీహ్ మౌవూద్: అలైహిస్సలాం తమ పావనమైన పద్యంలో ఇలా తెలిపారు:

దిల్‌మే యహి హై హర్‌దం తేరా సహిఫా చూము

ఖుర్ఆన్‌కే గిర్దుగూము కాబా మేరా యహి హై.

ఖుర్ఆన్ మజీద్ దైవ గ్రంథం కావడం వలన హుజూర్ అలైహిస్సలాంకు దాని పట్ల స్వచ్ఛమైన, స్వాభావికమైన అభిమానం ఉండేది. దాని అసాధారణమైన అర్థాలు మరియు బాహిర్గతమైన ఉపకారిగా ఉండడం వలన వారి(అ)కు చాలా ప్రేమ ఉండేది. పైన పేర్కొన్న ఆ పద్యం ద్వారా తెలియునదేమనగా, ఓ నా ఆకాశ నాయకుడా! నీ వైపు నుండి వచ్చినటు వంటి ఈ పవిత్రమైన పత్రాల వలన పదే పదే వాటిని ముద్దాడే మరియు వాటి చుట్టూ ప్రదక్షణలు చేయడానికి నా మనస్సు తహతహలాడుతుంది. వారు (అ) పవిత్ర ఖుర్ఆన్ యొక్క అసాధారణమైన అర్థాలు మరియు బహిర్గతమైన ఉపకారణములను గూర్చి ఇలా తెలిపారు:

“ నిశ్చయముగా తెలుసుకోండి ఏ విధముగానైతే కన్నులు లేకుండా మనం చూడలేమో, చెవులు లేకుండా వినలేమో, నాలుక లేకుండా మాట్లాడలేమో అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ లేకుండా ఆ ప్రియమైన ప్రియుడి ముఖమును కూడ చూడలేము. నేను యవ్వనంలో ఉండేవాడిని, ఇప్పుడు నేను వృద్ధుడిని అయినాను, ఈ పవిత్రమైన చెలిమ లేకుండా ఇంతటి స్పష్టమైన విజ్ఞానమును త్రాగినట్లుగా మరెవరిని చూడలేదు. (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 442).

హుజూర్ (అ) తమ పుస్తకం కిస్తియా నూహ్‌లో పవిత్ర ఖుర్ఆన్‌ను శ్రద్ధతో చదవాలని, దానిని చాలా అభిమానించాలని, దాని ఆదేశాలన్నింటిని మనస్ఫూర్తిగా ఆచరించాలని ఈ విధముగా తెలిపారు:

“ ఎవడేని పవిత్ర ఖుర్ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొనువాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. ఖుర్ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 30, ప్రచురణ రబ్వా)

హుజూర్ అలైహిస్సలాం గారి పుస్తకాలు, వాఖ్యములను పఠించినచో తెలియునట్టి విషయమేమనగా, వారు కేవలం పవిత్ర ఖుర్ఆన్‌ను స్వయముగా పఠించడమే కాకుండా ఇతరులకు కూడ ఖుర్ఆన్ మజీద్‌ను పఠించాలని, శ్రద్ధతో వినాలని పదే పదే శ్రద్ధను కల్పించేవారు. ఒకసారి ఒక వ్యక్తి హుజూర్ పవిత్ర ఖుర్ఆన్‌ను ఏ విధముగా పఠించాలి ? అని అడుగగా, అందుకు హుజూర్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు:

“పవిత్ర ఖుర్ఆన్‌ను శ్రద్ధతో, అర్థం చేసుకొంటూ, ఆలోచించు కుంటూ చదవాలి. హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. రుబ్బ ఖారిఇన్ యల్ అనుహుల్ ఖుర్ఆన్ అనగా పవిత్ర ఖుర్ఆన్ అనేక మంది పారాయణులను శపిస్తుంది. ఒక వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తూ, దాని ఆదేశాలను పాటించనిచో అట్టి వ్యక్తిని పవిత్ర ఖుర్ఆన్ శపిస్తుంది. పారాయణం చేయునప్పుడు ఖుర్ఆన్ కరీంలో కరుణా స్వభావ సూక్తి వచ్చినప్పుడు అక్కడ అల్లాహ్ తాలాతో కరుణను వేడుకోవలెను. ఎక్కడైన ఏదేని జాతి వినాశంను గూర్చి ప్రస్తావించబడినచో అక్కడ దేవుని శిక్షల నుండి శరణు వేడుకోవలెను. ఆదే విధముగా అర్థం చేసుకుంటూ చదవవలెను. ఆపై దానికనుగుణముగా నడుచుకోవలెను. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 157)

మరల ఇలా తెలిపారు: “ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఖుర్ఆన్ షరీఫ్ బాధతప్త స్థితిలో అవతరించినది. కావున మీరు కూడ బాధతప్త స్థితితోనే పారాయణం చేయండి.”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 152)

హుజూర్ (అ) తమ జమాఅత్ సభ్యులను అధికముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయమని శ్రద్ధను కల్పిస్తూ ఇలా తెలిపారు:

" ఇప్పుడు ఇతర గ్రంథాలన్నింటిని వీడి రాత్రింభవళ్ళు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తూ ఉండుము. పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల శ్రద్ధ చూపకుండా ఇతర గ్రంథాలనే రాత్రింభవళ్ళు పారాయణం చేయువారి ద్రోహులు. మన జమాఅత్ వారు పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో చదవడం, మనస్ఫూర్తిగా ఆచరించడం వంటి చర్యలలో నిమగ్నం కావలెను. హదీస్‌లను ఆచరించడం వదిలి వేయండి. అహదీస్‌ల పట్ల చూపిస్తున్నంత శ్రద్ధ, ఆసక్తి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల చూపించకపోవడం చాలా దురదృష్ట కరం. నేటి కాలంలో పవిత్ర ఖుర్‌ఆన్ నే ఆయుధంగా మలుచుకున్నప్పుడే నీకు విజయం లభిస్తుంది. అట్టి తేజస్సు ముందు ఎలాంటి అంధాకారం నిలవలేదు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 386)

నేను పవిత్ర ఖుర్‌ఆన్‌ను స్పష్టముగా ఉచ్చరించుటకై హుజూర్ నా కోసం దుఆ చేయండి. నేను స్పష్టముగా ఉచ్చరించలేక పోవుచున్నాను, నా నాలుక తిరగడం లేదు, కావున నా నాలుక తిరుగునట్లుగా దుఆ చేయండి అని ఒక వ్యక్తి విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ ఇలా తెలిపారు:

" నీవు ఓర్పుతో పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంను కొనసాగించుము. అల్లాహ్ తాలాయే నీ ఉచ్చరణను సరి చేయును. పవిత్ర ఖుర్‌ఆన్ యొక్కనొక శుభము ఏమిటనగా దాని పారాయణం వలన మానవ మేధస్సు తెరుచుకుంటుంది. నాలుకు తిరుగుతుంది. వైద్యులు కూడ అలాంటి వారికి చికిత్సగా పారాయణంనే చూసించారు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 105)

హుజూర్ అలైహిస్సలాంను సమీపం నుండి చూసేవారు, హుజూర్ (అ) ను కలిసేవారు, హుజూర్ (అ) పవిత్ర ఖుర్‌ఆన్‌ను అమితముగా ప్రేమించేవారని, పారాయణం చేసేవారని సాక్ష్యమిస్తున్నారు. వాటిలో నుండి కొన్ని ఉదాహరణలను మీ ముందు ప్రవేశపెడుతాను. తద్వారా వారికి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ఎంతటి అభిమానం ఉన్నదో స్పష్టముగా అర్థమవుతుంది.

"మిర్జా దీన్ ముహమ్మద్ గారు గ్రా॥ లంగర్‌వాల్, జిల్లా గుర్దాస్ పూర్ వ్రాతపూర్వకముగా ఈ విధముగా తెలిపారు: నేను నా బాల్యం నుండి హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంను చూస్తూ వచ్చాను. మొదటి సారిగా నేను వారిని మిర్జా గులాం ముర్తజా గారి జీవితంలో చూశాను. అప్పుడు నేను కూడ బాలుడినే, రాత్రి ఇషా నమాజ్ తరువాత వారు త్వరగా పడుకునేవారు. ఆ తరువాత రాత్రి 1 గంట ప్రాంతంలో తహజ్జుద్ కోసం మేల్కొనేవారు. తహజ్జుద్ చదివిన తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారు. ఉదయం వేళ అజాన్ వినబడగానే సున్నత్‌లు ఇంట్లోనే చేసుకునే వారు. పరజ్ నమాజ్ కోసం మస్జిద్‌కు వెళ్ళి సామూహికముగా నమాజ్ సల్పేవారు. " (సీరతుల్ మహ్దీ, భాగం 3, పుట 513–514)

అదే విధముగా హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ రజి గారు ఈ విధముగా తెలిపారు: " తండ్రి గారు మూడు పుస్తకాలను పదే పదే చదివేవవానిరఖు. అనగా పవిత్ర ఖుర్‌ఆన్, మస్నవియే రోమి మరియు దలాయిలే ఖైరాత్ కొన్ని నోట్స్ కూడ వ్రాసేవారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఎక్కువగా పఠించేవారు. "
(సీరతుల్ మహ్దీ, భాగం 1, పుట 199)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేయుటకు ముందు ఉద్యోగం చేయు క్రమంలో సియాల్కోట్‌లో ఉండేవారు. ఆ నాటి పరిస్థితులను గూర్చి తెల్పుచూ గౌ॥ మౌల్వీ మీర్ హసన్ సాహెబ్ సియాల్కోట్ గారు ఈ విధముగా తెలిపారు.

" హజ్రత్ మిర్జా గారు ముందు కశ్మీర్ యాఁ వీధిలో అది కూడ ఈ పేదవాడి ఇంటికి సమీపంలో ఉండేవారు. ఉమ్రా అనే పేరుగా ఒక కశ్మీరీయుడి ఇంట్లో అద్దెకు ఉండేవారు. ఉద్యోగం నుండి తిరిగి వచ్చిన తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంను అధికముగా చేసేవారు. కూర్చొని, నిలబడి, నడుస్తూ పారాయణం చేసేవారు. ధారులు కారుతుండేంతగా ఏడ్చేవారు. ఎంతభక్తితో పారాయణం చేసేవారనగా వారికి ఉదాహరణగా మరొకరు ఉండేవారు కాదు. "
(సీరతుల్ మహ్దీ భాగం 1, పుట 252)

అదే విధముగా హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ కపూర్తల గారు ఈ విధముగా తెల్పుచున్నారు: " మున్షి అబ్దుల్ వాహిద్ ఒక కాలంలో బటాలలో తహసీల్దార్‌గా పని చేసేవారు. మున్షి అబ్దుల్ వాహిద్ గారు బటాల నుండి ఎక్కువగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి తండ్రి గారైన హజ్రత్ మిర్జా గులాం ముర్తజా గారిని కలవడం కోసం వచ్చేవారు. వారు ఇలా తెలిపేవారు. ఆ కాలంలో హజ్రత్ గారి వయస్సు సుమారు 14 నుండి 15 సంవత్సరాల వయస్సు ఉండేది. ఆ వయస్సులో కూడ హజ్రత్ గారు రోజంతయు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేసేవారు. అనుబంధంను వ్రాసేవారు. వారిని గూర్చి మిర్జా గులాం ముర్తజా గారు పదే పదే ఇలా అనేవారు. నా ఈ కుమారుడు ఏమి పట్టించుకోవడం లేదు. రోజంతయు మస్జిద్‌లో ఉంటాడు. పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేస్తుంటాడు. మున్షి అబ్దుల్ వాహిద్ గారు ఖాదియాన్‌కు పదే పదే వస్తుండేవారు. వారు కూడ ఇలా తెలిపారు. హజ్రత్ సాహెబ్ గారు పదే పదే పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయడంను నేను కూడ చూసేవాడిని. "

(సీరతుల్ మహ్దీ, భాగడం 4, పుట 26, కథనము 1011)

మియాఁ ఫఖరొద్దీన్ ముల్తానీ గారు ఈ విధముగా తెలిపారు:

"1907లో బీబీ సాహెబా లాహోర్ వెళ్ళారు. వారు తిరిగి వస్తున్న విషయం తెలియగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని తీసుక రావడం కోసం బటాల వరకు వెళ్ళారు. ..... హజ్రత్ గారు పళ్ళకిలో కూర్చొని బటాలాకు బయలు దేరినారు. ఆ పళ్ళకిని 8 మంది వ్యక్తులు వంతుల వారిగా మోస్తుండేవారు. ఖాదియాన్ నుండి బయలు దేరడంతోనే హజ్రత్ గారు ఖుర్‌ఆన్ షరీఫ్‌ను తెరిచి, ఫాతిహా అధ్యాయంను పారాయణం చేయడం ప్రారంభించారు. నేను శ్రద్ధగా గమనించి చూశాను. హజ్రత్ గారు బటాలా వరకు ఫాతిహా అధ్యాయమునే పారాయణం చేయసాగారు. రెండవ పుటను త్రిప్పి చూడలేదు. మార్గ మధ్యలో కాలువ వద్ద హజ్రత్ గారు క్రిందికి దిగి కాలకృత్యాలు తీర్చుకొని మరల వజూ చేసుకొని పళ్ళకిలో కూర్చున్నారు. ఆ తరువాత కూడ అదే విధముగా ఫాతిహా అధ్యాయమును పఠిస్తూనే ఉండిపోయారు. " (సీరతుల్ మహ్దీ, భాగం 2, పుట 395)

హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజి గారు ఈ విధముగా తెలిపారు:

" నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కేవలం ఒకేసారి ఏడుస్తుండగా చూశాను. అందుకు గల కారణమేమనగా, ఒకసారి వారు కొంత మంది యువకులతో కలసి కాలినడకకు వెళ్ళారు. ఆ రోజులలో హాజి హబీబుర్రహ్మాన్ , హాజి పూరవాల్ాఁ గార్ల అల్లులు కూడ వచ్చారు. ఎవరో ఒకరు ఫలాన వ్యక్తి ఖుర్‌ఆన్‌ను చాలా శ్రద్ధతో పారాయణం చేస్తాడు అని చెప్పారు. హజ్రత్ సాహెబ్ దారిలోనే ఒక ప్రక్కకు కూర్చొని కొంత ఖుర్‌ఆన్ భాగంను చదివి వినిపించమని కోరారు. అందుకు ఆ వ్యక్తి ఖుర్‌ఆన్‌ను చదివి వినిపించాడు. ఆ సమయంలో హుజూర్ గారి కన్నులలో నుండి నీళ్ళు కారడంను నేను చూశాను. "

(సీరతుల్ మహ్దీ, భాగం 2, పుట 393)

ఈ కొన్ని వాక్యలను నేను ఉదాహరణగా మీ ముందు ప్రస్తావించాను. వీటి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ఎంతటి ప్రేమాభిమానాలు ఉన్నాయో అర్థమవుతుంది. హుజూర్ అలైహిస్సలాం గారు కేవలం పవిత్ర ఖుర్‌ఆన్‌ను ప్రేమించడమే గాకుండా రాత్రింభవళ్ళు పారాయణం చేసేవారు. అదే విధముగా అన్యులకు కూడ ప్రత్యేకించి అనుచరులకు కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌ను ప్రేమించాలని, పదే పదే పారాయణం చేయాలని, అట్టి ఆదేశాలను ఆచరించుటకు ప్రయత్నించాలని చూసించేవారు.

మరల వారు పవిత్ర ఖుర్‌ఆన్ వైభవాన్ని గూర్చి మరియు ఆ గ్రంథపు ప్రత్యేకతలను గూర్చి తెల్పుచూ మరొక చోట ఈ విధముగా తెలిపారు:

"నేను యువకుడినిగా ఉండేవాడిని, కాని నేడు వృదాప్యంనకు చేరుకున్నాను. నేను ప్రాపంచిక పనులలో ఎన్నడు నిమగ్నం కాలేదని, కేవలం ధార్మిక కార్యక్రమాలలోనే ఎక్కువ ఆసక్తిని చూపించేవాడినని ప్రజలు కూడ సాక్ష్యాన్నిచ్చెదరు. ఖుర్‌ఆన్ అనమబడే ఆ గ్రంథమును ఎంతో పవిత్రమైనదిగా, ఆధ్యాత్మిక విజ్ఞతలు గల గ్రంథముగా పొందాను. ఆ గ్రంథము ఏ మానవున్ని కూడ దేవున్నిగా నిలబెట్టదు. ఆత్మలను, శరీరాలను వాటి సృష్టిని అతని పరిధి నుండి వేరు చేసిఅతనిని నిందించదు, అవమానించదు. ధర్మమును స్వీకరించడం వలన కలిగే శుభములను ఈ గ్రంథం మానవుని మనస్సును ప్రభావితం చేస్తుంది. దేవుని అనుగ్రహానికి యజమానిని చేస్తుంది. కావున మేము తేజస్సును పొందిన తరువాత మరల ఎందుకుఅంధాకారంలోకి రావాలి?. చూపును పొందిన తరువాత మరల ఎందుకు అంధులుగా మారాలి?"

(సనాతన ధర్మం, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 474)

ఇక పవిత్ర ఖుర్‌ఆన్‌ను గౌరవించు, మర్యాదగా చూడు విషయానికి వచ్చినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఉదాహరణ మరొకరు దొరకరు. హుజూర్ (అ) ఖుర్‌ఆన్‌మజీద్‌ను ఎంతగా గౌరవించేవారనగా, ఒక క్షణం కోసం కూడ ఖుర్‌ఆన్

మజీద్‌ను తక్కువ చేసి చూడడాన్ని భరించేవారు కాదు. ఈ విషయంను గూర్చి ఒక కథనము గలదు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఇలా తెలిపారు:

" హజ్రత్ తల్లిగారు నాకు ఒక విషయాన్ని ఈ విధముగా తెలిపారు. ఒకసారి మీ సోదరుడు క్రీ॥ శే॥ ముబారక్ అహ్మద్ గారు బాల్యంలో అజ్ఞానంతో ఏదో రకముగా ఖుర్‌ఆన్‌ను తక్కువచేసినట్లుగా వ్యవహరించాడు. అందుకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు ఎంతగా కోపగించు కున్నారనగా, హుజూర్ గారి ముఖము ఎర్రగా మారిపోయింది. ఆ కోపంలోనే హుజూర్ (అ) గారు ముబారక్ అహ్మద్ భుజంపై గట్టిగా కొట్టారు. ఫలితముగా వారి సున్నితమైన శరీరంపై హుజూర్ (అ) గారి వ్రేళ్ళ అచ్చులు పడ్డాయి. ఆపై వారు ఆ కోపంతోనే ఇలా అన్నారు. ఇతన్ని నా కళ్ళ ముందు నుండి ఇప్పుడే తీసుకవెళ్ళండి. (హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా తెలిపారు) ముబారక్ అహ్మద్ మా అందరిలో చిన్నవాడు. కాని హజ్రత్ గారి జీవిత కాలంలోనే వారు మృతి చెందారు. హజ్రత్ గారికి వారి పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. అందుకే వారి మృతిపై హజ్రత్ గారు ఈ పద్యాన్ని వ్రాసారు. ఆపై పద్యాన్ని వారి సమాధి పలకపై కూడ చెక్కించారు.

ముబారక్ అహ్మద్ నాలో సగభాగం, అందమైన రూపురేఖలు అందమైన సద్గుణాలు.
అతడు మా నుండి నేడు దూరమైనాడు. మా మనస్సులను బాధించాడు.

ముబారక్ అహ్మద్ చాలా మంచి స్వభావం గల బాలుడు. వారు మృతి చెందునాటికి వారి వయస్సు కేవలం 8సంవత్సరాలు మాత్రమే. కాని వారు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పట్ల అశ్రద్ధగా వ్యవహరించడం వలన వారిని కొట్టడం తప్పనిసరి అని భావించారు.

(సీరతుల్ మహ్ది, భాగం 2, పుట 301-302)

ఈ కొన్ని ఘటనల ద్వారా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు, ఖుర్‌ఆన్ పారాయణం పట్ల వారి ఉన్నటు వంటి ప్రత్యేక శ్రద్ధ, ఖుర్‌ఆన్ ను గౌరవించడం, ఆ గ్రంథంపట్ల పౌరుషాన్ని ప్రజల మనస్సులో నింపడం వంటివాటిని మనం అర్థం చేసుకోవచ్చును. వారు అలైహిస్సలాం తమ జమాఅత్ సభ్యులను ఉద్దేశించి ఇలా తెలిపారు:

"ఖుర్‌ఆన్‌ను వియోగుల వలే వదిలి వేయకుము. అందులోనే మీ జీవితము గలదు. ఖుర్‌ఆన్‌ను ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితముపై ఖుర్‌ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశము నందు అగ్రగణ్యులుగా నిలుచుదురు. సర్వ మానవుల మార్గదర్శనము కొరకు భూమండలంపై ఖుర్‌ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవుల ఆదర్శనమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా మరో ప్రవక్తగాని, మధ్యవర్తి గాని లేరు. కావున మీరు ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. వారిపై ఇతరులెవరికి ఏ విధమైన ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశము నందు మీరు విముక్తి పరులుగా పరిగణించబడుదరు."

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13)

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఈ ఉపదేశాలను ఆధారం చేసుకొని హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

" మనలో ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. వారు ఎంత వరకు ఖుర్‌ఆన్‌ను అభిమానిస్తున్నారు. ఎంత వరకు వారు ఖుర్‌ఆన్ ఆదేశాలను పాటిస్తున్నారు. ఏ స్థాయి మేరకు వారు ఆచరించుటకు ప్రయత్నిస్తున్నారు. అభిమానంను వ్యక్తపర్చడానికి అనేక విధానాలు గలవు. అన్నిటి కంటే ముఖ్యమైన విషయం ప్రతి అహ్మదీయుడు తనపై విధిగావించుకోవలసి ఆంశం క్రమం తప్పకుండా రెండు నుండి మూడు రుకూలైన ప్రతి రోజు పారాయణం చేయాలి. ఆ తరువాత అనువాదంను చదువే కార్యక్రమంను చేపట్టాలి. ప్రతి రోజు తిలావత్‌తో పాటు అనువాదంను చదివినచో నెమ్మది నెమ్మదిగా ఈ అందమైన బోధనలు మనకు తెలియకుండానే మన మేధస్సులో ఇమిడి పోతుంటాయి. "(షరాఅయతే బైఅత్, మరియు అహ్మదీయుల బాధ్యత పుట 12-13)

అల్లాహ్ తాలా మనందరికి పవిత్ర ఖుర్‌ఆన్‌ను అమితముగా ప్రేమించు భాగ్యమును కల్పించుగాకా!, రాత్రింభవళ్ళు పారాయణం చేయు భాగ్యమును కల్పించుగాకా!, ఖుర్‌ఆన్ ఆదేశాలను ఆచరించుటకు శక్తిని ప్రసాదించుగాకా! ఆమీన్.

సమాప్తం

**సీరత్ హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి:-**

హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి దైవ వాణి మేరకు ఖమరుల్ అన్బియాగా పిలువడుచున్నారు. 20 ఏప్రిల్ 1893లో వీరు రజి జన్మించారు. మరియు 2 సెప్టెంబర్ 1963లో మృతి చెందారు. ఈ ముప్పాతిక శతాబ్ద కాలంలో వారు రజి ప్రవక్తలు అలైహిముస్సలాంల వైభవస్థాపన కోసం, వారి తేజస్సును అనుసరింపజేస్తూ, వ్యాపింపజేస్తూ దాని ఆధారముగా కష్టజీవులకు జాబిల్లి చల్లదనాన్ని అందిస్తూ వాస్తవ రూపంలో తాము ఖమరుల్ అన్బియా అని నిరూపించుకున్నారు.

ఖమరుల్ అన్బియా అనగా ప్రవక్త తేజస్సును పొందువారని అర్థం.వారి వైభవాన్ని, సుగుణాలను విస్తరిపంజేయువారని, వారి తేజస్సులో జీవితాన్ని జీవించు వారని అర్థం. కావున వారు రజి కూడ అలాగే జీవించారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రి గారి నిష్ఠాపరత ఎన్నో కోణాల నుండి ఎంతో స్పష్టముగా బహిర్గతం అవుతుంది. వినయ, విధేయతలు, నిస్వార్థముగా, స్వీయప్రీతికి దూరంగా, ఆహారం, పానియాలు, దుస్తువులు, అన్ని ఒక ఆకర్షనీయమైన సాధారణతకు ఉదాహరణ. ఈ ప్రాపంచిక జీవితాన్ని కేవలం పరలోకం కొరకే జీవించడం. ధార్మిక సేవకోసం అంకితం చేయడం, బాధలను సంతోషంతో భరించడం, సహనం, నిశ్చలత్వంనకు ఉన్నత ఆధర్శముగా నిలవడం. మానవజాతిపట్ల సానుభూతితో నిండిఉండడం. దైవ స్మరణను ఆహార్యముగా మల్చుకోవడం, దైవాభిమానంతో నిండుగా నిండి ఉండడం. ఈ నిష్ఠాపరత అంతయు అల్లాహ్ మహత్యము వలనే వారిలో కనువిందు చేసేవి.

హజ్రత్ మియాఁ సాహెబ్ గారి పవిత్రమైన జీవితాన్ని ఆధ్యాయణం చేసినచో ఎంతో స్పష్టముగా తెలియునట్టి విషయమేమనగా, హజ్రత్ మియాఁ సాహెబ్ గారు తమ జీవితపు ప్రతి క్షణంను మరియు దేవుడు అందించిన సామర్థ్యాలన్నింటిని కేవలం ధార్మిక సేవ కోసమే అంకితం చేశారు. వారి ధార్మిక సేవలు తమలో ఒక తేజస్సును కల్గియున్నాయి. విజ్ఞానపరంగా రెండు పదలు సంఖ్యలో పుస్తకాలు, సంచికలు, అమూల్యమైన ఆధ్యాత్మిక మరియు అద్వితీయమైన విజ్ఞానంతో నిండి యున్నాయి. అవన్నియు వారి పెన్ను యొక్క మహత్యములు. జమాఅత్ సభ్యుల శిక్షణ కోసం పత్రికలలో చిన్న చిన్న అంశాలను నిరంతరం వ్రాసేవారు. నవ యువకులను, మరియు జమాఅత్ సభ్యులను ఇరు పక్షాల వారిని సామూహికముగా ధార్మిక సేవ చేయమని, ప్రత్యేకించి రచన పరమైన సేవలందించాలని ప్రోత్సహించే వారు. తమ విలువైన సూచనలను, సలహాలను వారికి ఇచ్చేవారు. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యేక ఆసక్తిని చూపిస్తు ఎంతో ప్రేమతో, అభిమానంతో ఇలా అనేవారు. ధార్మిక సేవ చేయని సేవకునికి ఏ మాత్రం విలువ ఉండదు. మొత్తానికి వారుతమ సామర్థ్యాలన్నింటిని తమ సమయం మొత్తాన్ని ధర్మము మరియు దేశం, జాతికి అన్ని విధాలుగా సేవ చేయుటకు అంకితం చేశారు, మానవ సమాజం పట్ల సానుభూతిని ప్రదర్శించారు.

నవ యువకుల కోసం, సేవకుల కోసం, జీవిత సమర్పితుల కోసం వారు ఒక సజీవ చిత్రం లాంటివారు. అనారోగ్య కారణాలు న్నప్పటికి, జబ్బు వలన బాధ ఉన్నప్పటికి వారు ఎంతో అభిమానంతో సేవ చేయడంలో నిమగ్నమై ఉండేవారు. రాబోవు తరాల వారి కోసం వారు రజి ఒక ఆదర్శవంతమైన ఉదాహరణ. శిక్షణ విషయంలో హజ్రత్ మియాఁ సాహెబ్ గారు ఎక్కువగా సాధారణ భాషను ఉపయోగించేవారు. ఖమరుల్ అన్బియా బిరుదులోకూడ ఇటువైపు సంకేతం గలదు.

**<u>దైవాభిమానంను వ్యక్తీకరించు విధానం</u>**(బిస్మిల్లాహ్ వ్రాయాలని సూచించడం, ప్రతి పనిని అల్లాహ్ పేరుతో ప్రారంభించాలని సూచించడం):

ముకర్రం ముఖ్తార్ అహ్మద్ హాష్మి గారు నజారత్ ఖిద్మతే దర్వేషాన్ గారు ఇలా వ్రాసారు: ఒకసారి నేను హజ్రత్ మియాఁ సాహెబ్ రజియల్లాహు అన్హు గారి ఇంటికి కార్యాలపు లేఖలను తీసుకొని వెళ్ళాను. వారు రజి పనిని ముగిస్తున్న సమయంలో ఇలా అన్నారు. నా పెన్ను ముక్కు చెడిపోయింది. కావున మీరు వెళ్ళి బాజార్ నుండి నీ కోసం ఒక క్రొత్త పెన్నును తీసుకొని రమ్ము అని అన్నారు. కావున నేను బాజార్‌నుండి రెండు మూడు పెన్నులను తీసుకవచ్చాను. వారు రజి వాటిలో నుండి ప్రతి పెన్నుతో ఒకదాని తరువాత మరొకటితో ఒక పేపరుపై ఏదో వ్రాసారు. ఆ తరువాత ఒక పెన్నును ఇష్టపడ్డారు. ఆ తరువాత వారు రజి ఆ పెన్నుతో వ్రాసిన పదాలను కూడ చూపించారు. నేను ఆ కాగితాన్ని చూడగా అందులో ఎన్నో సార్లు బిస్మిల్లాహ్ అని వ్రాసి ఉన్నది. ఆపై వారు రజి ఇలా అన్నారు. నేను ఎప్పుడు పెన్నును కొనుగోలు చేసిన ఎప్పుడు ముందుగా బిస్మిల్లాహ్ అనియే వ్రాస్తాను. ఒక పెన్నును కొనుగోలు చేసినప్పుడు, అది ఎలా వ్రాస్తుందో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 06 - JUN - 2024 Issue No 23

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

చూడాలను కున్నప్పుడు మరేదో వ్రాసేబదులు, అనవసరముగా గీతలు గీసే బదులు, అల్లాహ్ పేరుతో ప్రారంభించడం మంచిదే కాదా! అని తెలిపారు. అదే విధముగా ఖాదియాన్ బృందాలను గూర్చి ప్రభుత్వ కార్యాలయాలకు లేఖలు వ్రాయునప్పుడు కూడ ముందుగా బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం , నహ్మదుహు వ నుసల్లి అలా రసూలిహిల్ కరీం అని వ్రాయండి అని కూడ కార్యాలయానికి చెందిన సిబంధ్ది మొత్తానికి మార్గదర్శకాలు ఇచ్చారు.

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల అభిమానం:-**

ఒకసారి హజ్రత్ మియాఁ సాహెబ్ గారు నాకు ఒక అంశంను గూర్చిన పీఠికను తయారు చేయమని చెప్పారు. అందులో ఒక వాక్యము హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను త్వరలో సల్లల్లాహు అలైహి వసల్లం వ్రాయడానికి బదులుగా కేవలం సల్లం అని వ్రాసాను. మియాఁ సాహెబ్ గారు సంతకం చేసేటటప్పుడు సల్లం అని వ్రాయడం సరికాదు. ఇంత పెద్ద వ్యాసాన్ని వ్రాసినప్పుడు కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు ముందు ఈ సంక్షిప్త అక్షరాలు ఎందుకు ? అని తెల్పుచూ స్వయముగా తమ పెన్నుతో పూర్తిగా సల్లల్లాహు అలైహి వసల్లం అని వ్రాసారు. ఆ తరువాత నేను ఎన్నడు కూడ సల్లం అని వ్రాయలేదు. ఆ సందర్భములో మియాఁ సాహెబ్ గారు మరల ఇలా తెలిపారు. ముహమ్మద్ అనే పేరును ఆంగ్లంలో సంక్షిప్తముగా ఎంఓఎచ్డి అని వ్రాయడం కూడ ఇష్టం లేదు. ఇలా ఎంఓఎచ్డి వ్రాసినట్లుగా చూసినచో నాకు చాలా బాధ కల్గుతుంది. ఇలాంటి దుర్భర సాంసృతిని ఎవరు ప్రారంభించారో తెలియదు. సంక్షిప్త పదాలన్నికేవలం ముహమ్మద్ పేరుకే చాలా ఎక్కువగా వాడుతుంటారు అని అన్నారు.

ఒకసారి హజ్రత్ మియాఁ సాహెబ్ గారు పాకిస్తాన్ గాకుండా బయటి దేశాలకు చెందిన ముబల్లిఘ్‌లకు కార్యాలయము ప్రచురించిన లేటర్ ప్యాడ్‌లో గాకుండా తెల్లటి పేపరులో ఉత్తరం వ్రాయించారు. నేను ఆ ఉత్తరంను బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం , నహ్మదుహు వ నుసల్లి అలా రసూలిహిల్ కరీం వస్సలాతు వస్సలాము అలా అబ్దుహిల్ మసీహుల్ మౌవూద్ అని ప్రారంభించాను. సంతకం చేసేటప్పుడు నాతో ఇలా అన్నారు. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు స్వలాతు మరియు సలాం రెండు పదాలను వ్రాసారు. కాని హజ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కు కేవలం స్వలాతు అని మాత్రమే వ్రాసారు. ఈ పద్దతి సరికాదు. వారు యజయాని, వీరు సేవకులు. ఈ ప్రాంతంలో కేవలం వ అలా అబ్దిహిల్ మసీహిల్ మౌవూద్ అని వ్రాసినచో సరిపోతుంది అని అన్నారు. ఒకవేళ వేరుగా ఎక్కడైన వ్రాసినచో అప్పుడు వస్సలాతు వస్సలాం అని వ్రాయడంలో ఎలాంటి అభ్యంతరం లేదు అని కూడ అన్నారు.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ పట్ల అభిమానం:-**

ముఖ్తార్ హాష్మి గారు మరల ఇలా తెలిపారు: మియాఁ సాహెబ్ గారు తమ స్వంత ఇంటిని అల్ బుష్రా ను నిర్మించినప్పుడు వారు సదర్ అంజుమన్ అహ్మదియ్య క్వార్టర్‌ను వదిలి వేసి అక్కడికి వెళ్ళిపోయారు. ఆ సమయంలో ఇలా అన్నారు: నేను ఈ ఇంట్లోనే ఉండాలని నా మనస్సు కోరుకుంటుంది. ఇక్కడి నుండి మేము హజ్రత్ గారికి సమీపంలో ఉంటాము. అక్కడి నుండి దూరంగా ఉంటాము . ఇది ఒక చిన్న వాక్యమే అయినప్పటికి హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి హజ్రత్ అమీరుల్ మోమినీన్ పట్ల ఎంతటి అభిమానం ఉన్నదో, ఈ కొద్ది పాటి దూరం కూడ వారికి ఎంతటి భారంగా ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చును.

**జీవిత చరిత్రకు చెందిన కొన్ని అంశాలు:**

మరొక ముఖ్యమైన విషయమేమనగా, ఖమరుల్ అన్బియా హజ్రత్ సాహెబ్జా మిర్జా బషీర్ అహ్మద్ గారి తలుపులు ఆపదలో ఉన్నవారికి, నిస్సహాయుల కొరకు ఎల్లప్పుడు తెరిచి ఉండేవి. చాలా మంది పేద విద్యార్థులు పుస్తకాల కోసం, ఫీజుల కోసం తమ అభ్యర్థనలను తీసుకవచ్చేవారు. హజ్రత్ మియాఁ సాహెబ్ గారు తగిన స్థాయిలో సహకారం అందించేవారు.

పాకిస్తాన్‌లో ఖాదియాన్‌లో ఉన్నటు వంటి దర్వేషుల కుటుంబీకుల కోసం వారు తండ్రిలాగా వ్యవహరించేవారు. ఒకవేళ ఏ దర్వేష్ పిల్లలైనా వారి సన్నిధికి వచ్చి తమ సమస్యలను వెళ్ళబుచ్చినచో వారి కష్టాలను విని మియాఁ సాహెబ్ గారి హృదయం కరిగిపోయేది. వారు రజి వారి సమస్యలకు పరిష్కారంను కూడ చూపేవారు. అందుకోసం దుఆలు చేసేవారు. తద్వారా వారి పెదరికం కూడ దూరమయ్యేది.

**హజ్రత్ ఖమరుల్ అన్బియా మరియు జీవిత సమర్పితులు:**

ముహతరం మౌలానా ముహమ్మద్ మునవ్వర్ సాహెబ్ ఆఫ్రీకా ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: నవంబర్ 1952లో నేను సెలువులపై పాకిస్తాన్‌కు వెళ్ళినప్పుడు అనుకోకుండా మస్జిద్ ముబారక్ రబ్వా సమీపంలోనే హజ్రత్ మియాఁ సాహెబ్ గారిని కలుసుకున్నాను. ఆ సమయంలో కరాచలనం చేయుభాగ్యం లభించినది. ఆపై వారితో నేను తూర్పు ఆఫ్రికాలో నాలుగు సంవత్సరాలు జమాఅత్ సేవ చేసిన తరువాత ఇప్పుడు పాకిస్తాన్‌కు వచ్చాను అని విన్నవించుకున్నాను. నా మాట వినడంతోనే హజ్రత్ మియాఁ సాహెబ్ గారు నన్ను ఆలింగనం చేసుకున్నారు. మంచి చెడులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో లభించిన ఆలింగనపు మాధుర్యం వర్ణణాతీతం. బహుశా హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి నేను తెలిసి ఉండదు. నా తల్లిదండ్రులు కూడ ఎలాంటి ప్రత్యేకమైన ధార్మిక సేవ చేయలేదు. అందువలనే హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి నేను తెలియదు. అదే విధముగా వీధిలో కనిపించిన వారందరిని ఆలింగనం చేసుకొనే అలవాటు కూడ హజ్రత్ మియాఁ సాహెబ్ గారికి లేదు. వారి వ్యక్తిత్వ ప్రభావం వలన నేను కూడ త్వరగా వారిని ఆలింగనం చేసుకోవడానికి ప్రయత్నించలేదు. కాని నేను నాలుగు సంవత్సరాలుగా ఆఫ్రీకాలో జమాఅత్ సేవ చేస్తున్నాను అని తెలుపగానే వారు నన్ను ప్రోత్సహిస్తూనే ఒక విధముగా నాపై దేవుని ప్రీతి కొరకు అభిమానంను వ్యక్తపరిచారు. ఈ అభిమానం నా జీవితపు జీవనాధారంగా మారిపోయింది. ధార్మిక సేవ చేయు యువకులందరి పట్ల మన ప్రియమైన మియాఁ సాహెబ్ గారికి చాలా ప్రేమాభిమానాలు ఉన్నాయి. వారి కొరకు దుఆలు కూడ చేస్తారు.

---

**(1వ పేజి తరువాత తఫ్సీర్)** నేను అరబ్ దేశాల పర్యటనకు వెళ్ళినప్పుడు ఆ సమయంలో ఒక దృశ్యంను చూశాను. ఒక మస్జిద్‌లోని ఒక మూలన ఒక గది నిర్మించబడియున్నది. ఎవరు అటు వైపు వెళ్ళకుండా దాని చుట్టు చువ్వలు ఉన్నాయి. దానిని గూర్చి నేను అక్కడి కొంత మంది ప్రజలను అడిగాను. తెలిసిందేమనగా, పూర్వ కాలంలో చక్రవర్తులు వచ్చినప్పుడు వారు ఆ గదిలో నమాజ్‌లు చదివేవారు. అందుకు కారణంను వారు ఇలా తెలిపారు. ఒకసారి ఎవరో చక్రవర్తి వచ్చాడు. అతని ప్రక్కనే ఒక ఊడ్చే వ్యక్తి కూర్చున్నాడు. చక్రవర్తి సేవకులు ఆ వ్యక్తిని అతని ప్రక్కనుండి పంపించే ప్రయత్నం చేశారు. అందుకు ఖాజి మరియు ముసల్మానులందరు అతని చర్యను వ్యతిరేకించారు. ఆపై ఇలా అన్నారు. ఇది అల్లాహ్ యొక్క గృహము. ఇందులో చిన్న, పెద్ద అనే తేడా ఏమి ఉండదు. మస్జిద్‌లో ఎంత పెద్ద కుటుంబానికి చెందిన వ్యక్తి కూర్చొని ఉన్న, అతని ప్రక్కన ఆ రోజే ఇస్లాంను స్వీకరించిన వ్యక్తి గాని, మట్టి పనులు చేసుకునే లేదా పిడికలు చేసుకునే వ్యక్తి గాని నిలబడిన నమాజ్ చదువుచున్నచో చదువుకోవచ్చును. అతనిని ఆ పెద్ద మనిషి అతడు చక్రవర్తియే అయినను అతని అక్కడి నుండి ప్రక్కకు వెళ్ళమనే హక్కు ఉండదు. కావున ఆ చక్రవర్తి సేవకులు ఆ వ్యక్తిని అక్కడి నుండి పంపించలేక పోయారు. పైగా ఆ చక్రవర్తిపై ఈ విధానం చాలా ప్రభావం చూపింది. అందుకే అతడు తన చోటును మార్చుకుంటూ చివరి వరుస ప్రక్కన ఒక గదిని నిర్మింపజేసుకున్నాడు అని చెప్పారు. ఈ ఘటనను విన్న తరువాత నా మనస్సులో నేను ఇలా ఆలోచించుకున్నాను. ఇస్లాం యొక్క ఒకే ఒక్క ఆదేశాన్ని అవమానించడం వలన అల్లాహ్ తాలా తరువాత రోజు నుండి అతడికి మస్జిద్‌లో నమాజ్ చదివే భాగ్యాన్నే లేకుండా చేశాడు. ఎందుకనగా అతడు ఎక్కడైతే గదిని నిర్మింప జేసుకున్నాడో ఆ ప్రాంతం మస్జిద్‌లో భాగం కాదు. మొత్తానికి ఇస్లాం మస్జిద్‌లో ఎక్కువ, తక్కువ జాతి వారు అనే వ్యత్యాసాన్ని ఎప్పుడు చూపించదు. ఈ విధముగా ఇస్లాం మానవ సమాజనంలో ఒక అసాధారణమైన సమానత్వమును స్థిరపర్చింది. **(తఫ్సీరే కబీర్)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz